# మూడు నూతన రైల్వే లైన్లకు
# రైల్వేశాఖ పచ్చజెండా

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ : భారతరైల్వే మంత్రిత్వ శాఖ రైళ్ల అనుసంధానాన్ని బలోపేతం చేసేందుకు ప్రత్యేక దృష్టిని సారించి తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 15 కొత్త రైల్వే లైన్లకు ఫైనల్ లొకేషనల్ సర్వే (ఎఫ్ఎల్ఎస్)కు నిధులను మంజూరు చేసింది. మిర్యాలగూడెం – డోర్నకల్ (అంచనా వ్యయం రూ.2160 కోట్లు), హుజూర్‌నగర్ నేలకొండపల్లి, కోదాడ, లాంటి ముఖ్యమైన మూడు నెట్‌వర్క్‌లతో అనుసంధానం కానుంది.




2లో...

నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 7, సెప్టెంబర్ 2023 16 పేజీలు



# మోడల్ నగరంగా నల్లగొండ

ద్వితీయ శ్రేణి ఐటి హబ్ నగరం
రూ. 3500 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం దిశగా



నల్లగొండ, ప్రభాతవార్త : ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే నల్లగొండను మోడల్ నియోజకవర్గంగా మార్చిన ఘనత ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికే దక్కుతుంది. అనుకున్నది సాధించే వరకు పట్టు విడవని విక్రమార్కుడిలా శ్రమించే ఆయన నైజం, ప్రజల కోసం అనునిత్యం నియోజకవర్గంలో అధునాతన కోసం అహర్నిశలు ఆయన అభివృద్ధికి అడుగులు వేసి చూపించారు. నాలుగున్నర సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి కెసిఆర్ దత్తతతో నల్లగొండ రూపురేఖలు మారాయి. నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం, ప్రజా అవసరాలు అందించి నిరూపించారు. సీఎం కెసిఆర్, జిల్లా ఇంచార్జి మంత్రి జగదీష్‌రెడ్డి సహకారంతో అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ఎప్పటికప్పుడు ప్రజా అవసరాలు తీరుస్తూ, భరోసా కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

వివరాలు 2 లో..



# నల్లగొండ జిల్లాలో దారుణం

పార్క్‌లో పురుగు మందు తాగిన ఇద్దరు యువతులు



నల్లగొండటౌన్, ప్రభాతవార్త : అకతాయిల వేధింపులకు ఇద్దరు యువతులు ఆత్మహత్నం చేసుకోగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు మృతిచెందారు. ఈ విషాద సంఘటన నల్లగొండ జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నల్లగొండలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న మనీషా, శివానీలను అకతాయిలు వేధిస్తున్నారు.

2లో...



# వివిఎన్ఆర్ పాల ఉత్పత్తుల కంపెనీ సీజ్

కేతేపల్లి, ప్రభాతవార్త: కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామంలో గల వివిఎన్ఆర్ పాల ఉత్పత్తుల కంపెనీని ఆహార భద్రత రెవిన్యూ, పోలీస్ అధికారులు సీజ్‌చేశారు. పరిశ్రమ నిర్వహణకు ఎటువంటి అనుమతులు లేకుండా పాల ఉత్పత్తులకు అనగా బాదం పాలు, నెయ్యి, పన్నీరు, తదితర ఉత్పత్తులను నమూనాలను ఆహారశుద్ధి పరీక్షల కేంద్రంకు పంపించామని అధికారులు తెలిపారు. కంపెనీల గల 6లక్షల విలువైన పాలు ప్రొటిన్‌బైండర్‌ను సీజ్ చేశామని పాల ఉత్పత్తుల ప్యాకెట్లపై ఈపరిశ్రమకు చెందిన పేరు లైసెన్సులు తదితర వివరాలు లేకుండా ఇరత ప్రాంతాలకు చెందిన పరిశ్రమల పేర్లతో బహిరంగ మార్కెట్‌లతో విక్రయిస్తున్నట్లుగా తాము గుర్తించామని పై అధికారులకు సమాచారం పంపించామని ఫ్యాక్టరీని కూడా సీజ్ చేశామని అధికారులు వివరించారు. ఈ తనిఖీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆహార భద్రత జనరల్ కంట్రోలర్ జ్యోతిర్మయి, కేతేపల్లి తహశీల్దార్ మధుసూదన్‌రెడ్డి, శాలిగౌరారం సిఐ రాఘవరావు, నల్లగొండ ఆహార భద్రత అధికారి పి.స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారం ముమ్మరం

- అసమ్మతివాదుల బుజ్జగింపులు
- అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు
- ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం

ప్రభాతవార్త, సూర్యాపేట

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎన్నికల వేడి రోజు రోజుకు పెరుగుతుంది. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆగస్టు 21న ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 అసెంబ్లీ స్థానాల అభ్యర్థులను ఖరారు చేసిన సంగతి తెలిసిందే. టిక్కెట్లు ఖరారు చేసిన తరువాత పార్టీలో అసమ్మతి మొదలైంది. పలువురు అభ్యర్థులను మార్చాలని అసమ్మతివాదులు పట్టుబట్టిన సంగతి తెలిసిందే. ఈ పంచాయితీ హైద్రాబాద్ ప్రగతి భవన్ వరకు వెళ్లింది. అసమ్మతి నేతలు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు లిఖితపూర్వకంగా విన్నవించారు. ఆ తరువాత ఆయా నియోజకవర్గాల్లో అసమ్మతివాదులు తమ తమ పనుల్లో మునిగి తేలుతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే నాటికి పార్టీ అధిష్టానం సానుకూల నిర్ణయం తీసుకోక పోతుందా అనే ఆశతో అసమ్మతి నేతలు ఉన్నారు. ముఖ్యంగా కోదాడ, నాగార్జునసాగర్, దేవరకొండ, నకిరేకల్, నల్లగొండ నియోజకవర్గాల్లో అసమ్మతి ఎక్కువగా ఉంది. సమావేశాలు నిర్వహించి అభ్యర్థులను మార్చాలని డిమాండ్ చేయడంతో పాటు తిరుగుబాటు బావుటా ఎగురవేశారు.



2లో...

# ప్రచారం ముమ్మరం

మొదటి పేజీ తరువాయి



బిఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొల్లం

పార్టీ అధిష్టానం కూడా జరుగుతున్న పరిణామాలను పరిశీలిస్తూ సమయానుకూలంగా స్పందించాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. అసమ్మతివాదులు మాత్రం తమ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో అసమ్మతి నేతలను బుజ్జగింపు ప్రయత్నాలు చేసినప్పటికీ నేటికీ కొలిక్కి రానట్లు తెలుస్తుంది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే నాటికి సయోధ్య కుదిర్చేందుకు ఇప్పటి నుండే ప్రయత్నాలు చేస్తున్నారు. ఎంత మేరకు సఫలీకృతమవుతుందో వేచి చూడాలి. ఈ నేపధ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు మాత్రం ప్రచారం ముమ్మరం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నోటిఫికేషన్ విడుదల నాటికి ఒక రౌండ్ ప్రచారం పూర్తిగావించాలని అభ్యర్థులను ఆదేశించడం, ఎన్నికల్లో తప్పనిసరిగా గెలవాలని దిశానిర్దేశం చేయడంతో దూకుడు పెంచారు. గత 10 రోజులుగా ప్రచారం మరింత ఊపందుకుంది. పిలిచిందే తడవుగా ఎమ్మెల్యేలు కార్యక్రమాలకు హాజరవుతున్నారు. ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరు కావడంతో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు సైతం చేస్తున్నారు. బిసిలలో 14 కులాలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో మంత్రి జగదీష్‌రెడ్డి, కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్యయాదవ్, శానంపూడి సైదిరెడ్డి, గాదరి కిషోర్‌లతో పాటు మిగిలిన నియోజకవర్గాల్లో సైతం ఎమ్మెల్యేలు అభివృద్ధి పనుల్లో పాల్గొంటున్నారు. ఇళ్ల స్థలాల పట్టాలు కూడా పంపిణీ చేస్తున్నారు. గృహలక్ష్మి పథకం కింద అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరు చేయిస్తామని హామీ ఇస్తున్నారు. చేతి, కుల వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం నిరంతర ప్రక్రియ అని, అర్హులందరికీ అందజేస్తామని పేర్కొంటున్నారు. అదే విధంగా వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరేందుకు వచ్చే వారిని ఆహ్వానిస్తున్నారు. వారికి అండగా ఉంటామంటున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇస్తున్నారు. వివిధ పార్టీల నుండి వచ్చి బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న వారికి లబ్ది కలిగేలా చేస్తామని ఆశ చూపుతున్నారు. ఎక్కడ ప్రైవేట్ కార్యక్రమాలు జరిగినా క్షణంలో అక్కడ వాలిపోతున్నారు. హాజరు వేసుకుని అక్కడికి వచ్చిన వారందరినీ కలుసుకుని మాట్లాడడం సర్వసాధారణమైంది. ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లు చేజారిపోకుండా చూసుకుంటున్నారు. ఓటర్ల నాడి పసిగట్టి అందుకు అనుగుణంగా నడుచుకుంటున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వస్తే శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసే అవకాశం లేనందున ఈలోపే సదరు పనులు ముగించే దిశగా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు, రైతుబంధు, దళిత బంధు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, లక్ష రూపాయల ఆర్థిక సహాయం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, గురుకుల పాఠశాలల ఏర్పాటు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ తదితర అంశాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. గత దశాబ్ద కాలంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని కూడా వివరిస్తున్నారు. అభివృద్ధి మంత్రాన్ని ప్రజలకు వినిపిస్తూ తిరిగి ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. మరోసారి అధికారం చేపట్టి హ్యాట్రిక్ సాధించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులు ఉన్నారు. అందులో భాగంగానే ముందస్తుగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ఖరారు చేసి ప్రచారం ప్రారంభించారు. సూర్యాపేట, మెదక్ జిల్లాలో కెసిఆర్ ఆగస్టు నెలలో ప్రగతి నివేదన సభలు నిర్వహించి వరాల జల్లులు కురిపించారు. ప్రజల సంక్షేమం దృష్ట్యా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తున్నందున ప్రజలు తప్పకుండా జరగబోయే ఎన్నికల్లో ఆదరిస్తారనే నమ్మకంతో పార్టీ శ్రేణులు ఉన్నాయి.



గ్రామపంచాయితీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

# మోడల్ నగరంగా నల్లగొండ



మొదటి పేజీ తరువాయి

రూ. 3500 కోట్లతో అభివృద్ధి, సంక్షేమంలో ముందడుగు పడింది. మోడల్ నగరంగా నల్లగొండ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

**ద్వితీయ శ్రేణి ఐటి హబ్ నగరంగా నల్లగొండ :**

ఐటి ర ంగాన్ని ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరిస్తున్న తెలంగాణ ప్రభుత్వ ప్రయతా ్నలు అత్యంత శరవేగంగా కార్యరూపం దాల్చుతున్నాయి. ద్వితీయ శ్రేణి నగరాలలో ఐటి రంగ విస్తరణకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంది. ఇందులో భాగంగా నల్లగొండ ది ్వతీయ శ్రేణి పట్టణంగా కార్యరూపం దాల్చింది. సెప్టెంబర్ రెండు లేదా మూడవ వారంలో ఐటి హబ్‌ను ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ ప్రారంభించనున్నారు.



ఈ ఐటి హబ్ రాకతో ఏళ్ల నాటి కల నెరవేరింది. దీంతో పాటు ఇటీవల నిర్వహించిన మెగా కొలువుల జాతరకు విశేష స్పందన లభించింది. స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన శిక్షణ కార్యక్రమాలు ఈ ప్రాంత యువతకు వరంగా మారింది. ఇటీవల రూ. 98 కోట్లతో చేపట్టిన ఐటి హబ్ నిర్మాణం రూపుదిద్దుకుంది. ఈ నెల 1న తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్(టాస్క్) ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. ఈ జాబ్‌మేళాకు దాదాపు 15,316 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో 13 కంపెనీలు ఈ ఐటి హబ్‌లో తమ కార్యకలాపాలు మొదలుపెట్టేందుకు సిద ్ధంగా ఉన్నాయి. త్వరలో మరిన్ని కంపెనీలు కూడా తమ కంపెనీల ఆఫీసులు ప్రారంభించేందుకు ఆసక్తి చూపించాయి. ఐటి హబ్ ప్రారంభ రోజు నుండే కార్యకలాపాలు మొదలుపెట్టనున్నాయి.

**భవిష్యత్ తరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు వేగవంతం:**

రూ. 3500 కోట్లతో నియోజకవర్గంతో అభివృద్ధి సాధ్యమైంది. రూ. 900 కోట్లు పట్టణ అభివృద్ధికి, రూ. 717.77 కోట్లు రహదారులు, రూ. 98 కోట్లతో ఐటి హబ్ నిర్మాణం రూపుదిద్దుకుంది. సమీకృత మార్కెట్, రైతు బజారు, మినీ పార్కు, డ్రైనేజి, విశాలమైన రోడ్లు, సెం ట్రల్ లైటింగ్, సకల వసతులతో దర్శనమిస్తున్నాయి. రూ. 38 కోట్ల తో నాగార్జున డిగ్రీ కళాశాల, రూ. 98 కోట్లతో ఐటీ హబ్ వంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయి. మెడికల్ కాలేజి, మినీ ట్యాంకు బండ్, ఇండోర్ స్టేడియం, పట్టణ ప్రగతిలో స్కూల్స్, డంపింగ్ యార్డు, ప్రకృతి వనాలు, వైకుంఠ దామాలు, దళిత బంధు, బిసి బంధు, నేత గీత మత్స్య వంటి పథకాలు సరిపడా నిధులతో శరవేగంగా పరుగులు తీస్తున్నాయి. అదే విధంగా నియోజకవర్గంలోని నల్లగొండ, కనగల్, తిప్పర్తి, మాడుగులపల్లి మండలాల్లో ఎన్‌డిఎఫ్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం, గ్రామాల్లో రైతులకు ట్రాక్టర్ల పంపిణీ, రైతు వేదికలు, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ దామాలను చేపట్టారు. ఆర్‌అండ్‌బి రోడ్లు, పంచాయితీరాజ్ రోడ్ల నిర్మాణం, 380 చెరువులకు మిషన కాకతీయ ద్వారా మరమ్మత్తులు చేపట్టి 22450 ఎకరాలకు సాగు నీరందించడం జరిగింది. అదే విధంగా ఎస్‌ఎల్‌బిసి ఎడమ కాలువ ద్వారా 1.62 లక్షల ఎకరాల వరి పంట సాగు అయిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

**ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో:**

నల్లగొండ నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమ పథకాలలో స్వరాష్ట్రంలోనే మోడల్‌గా ఉండాలని సీఎం కెసిఆర్ ప్రత్యేక దృష్టితో ద్వితీయ శ్రేణి నగరంగా రూపుదిద్దుకుంటుంది. నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుంది. విద్య, వైద్య రంగాలలో అధిక ప్రాధాన్యత కల్పించడం జరుగుతుంది.






## మూడు నూతన రైల్వే లైన్లకు రైల్వేశాఖ పచ్చజెండా

మొదటి పేజీ తరువాయి

భద్రాచలం - మల్కాన్‌గిరి (అంచనా వ్యయం రూ.3592 కోట్లు), కొత్తగూడెం - కిరణ్‌డోల్ (అంచనా వ్యయం రూ.3240 కోట్లు)వరకు కొత్త రైల్వే లైన్‌కు సౌత్ సెంట్రల్ రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి సీహెచ్ రాకేష్ ఒక ప్రకటనలో వెల్లడించారు. భద్రాచలం నుంచి మల్కాన్‌గిరి వరకు రైల్వేలైన్‌కు ఫైనల్ లొకేషన్ సర్వే పూర్తి అయిందని చెప్పారు. నూతన రైల్వేలైన్, డబ్లింగ్, ట్రిప్లింగ్, క్వాడ్రాప్లింగ్ కోసం మరో 11 ప్రాజెక్టులకు ఎఫ్ఎల్ఎస్ మంజూరయ్యాయి. కొత్తగూడెం - కిరణ్‌దూల్ నూతన రైల్వేలైన్ 180 కిలో మీటర్లు, భద్రాచలం (పాండురంగాపురం) - మల్కాన్‌గిరి (జునాగడ్) వరకు నూతన రైల్వే లైన్ 186 కిలోమీటర్లు, డోర్నకల్ - మిర్యాలగూడెం వరకు నూతన రైల్వే లైన్ల నిర్మాణాలు జరగనున్నాయి.

## బిఎస్పీ మండల మహిళా కన్వీనర్‌గా పాల భవాని



**చిట్యాల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

చిట్యాల మండల బిఎస్పీ మహిళా కన్వీనర్‌గా మున్సిపాలిటీకి చెందిన పాల భవానిని నకిరేకల్ మహిళా కన్వీనర్ మర్రి శోభ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భవాని మాట్లాడుతూ చిట్యాల మండలంలో మహిళలు ఎంతో వెనుకబడి ఉన్నారని, వారి కోసం కష్టపడి పని చేస్తానని ఆమె అన్నారు. తన ఎంపికకు సహకరించిన నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శినికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**కట్టంగూర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులకు భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైందని, అన్నిటికంటే విలువైన వృత్తి అని కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన జి.వెంకట్‌నారాయణ, బి.కోటిలింగం, డి.వెంకట్‌రెడ్డి, ఎస్.శ్రీనివాస్, ఎం.కృష్ణయ్య, పి.ప్రసన్నకుమారి, పి.శంకర్, ఎ.విలసిత, సిహెచ్ ఉమాశ్రీ, జి.భానుప్రియ, ఎ.అనూషలను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి మేక నాగయ్య, ఉపాధ్యాయులు కొండ శంకర్‌గౌడ్, సట్టు గోపి, దేశపాక కృష్ణ, అంబర్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 6:**

హాలియా మున్సిపాలిటీలోని కృష్ణవేణి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను బుధవారం ఘణంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్ నిమ్మల లక్ష్మారెడ్డి శ్రీకృష్ణుని చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. అనంతరం చిన్నారులు రాధా కృష్ణుల వేషాధారణలో అలరించగా విద్యార్థులు ఉట్టికొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**టైం పాఠశాలలో:** హాలియాలోని టైం పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు రాధాకృష్ణ వేషాధారణలో అలరించారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వ హించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి, డైరెక్టర్లు మందా నరేందర్‌రెడ్డి, శ్వేతా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.



**న్యూకిడ్స్ పాఠశాలలో:** హాలియా పట్టణంలోని న్యూకిడ్స్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నారులు రాధాకృష్ణవేషాధారణలో రాగా వేల్‌బేబీ షో కార్యక్రమం నిర్వహించి అలరించిన చిన్నారులకు బహుమతులను అందజేశారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మనాది రవీందర్, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, విద్యార్థులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అకర్షితులై పార్టీలో చేరిక : ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 6:**



ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి అకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గుర్రంపోడు మండలంలోని కాచారం, శాకాజిపురం, కొనాయిగూడెం గ్రామాలకు చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల జీవితంలో వెలుగులు నింపాలనే లక్ష్యంతో సీఎం కేసీఅర్ ఏర్పాటు చేసిన అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే మీలాంటి నాయకత్వానికి మేమందరం అండగా ఉంటామంటూ పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ వజ్జ ధనంజయ్, కంచర్ల శ్రీవాణి, కొమ్ము రామలింగం, తరి వెంకటయ్య, గిరి, సతీష్, సురేష్, ఖాసీం, సహదేవ్, కుంచపు శంకర్, గోగుల బుచ్చయ్య, కరుణాకర్, నల్ల శంకర్, లాలయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమం

**అనంతగిరి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎపీఎం లక్ష్మి, గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావులు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ఖానాపురం గ్రామపంచాయితీ కార్యాలయంలో గ్రామ ప్రజలకు ఓటు హక్కు ఆవశ్యకతను వివరించేందుకు సంఘ బంధం - 1, 2లో ఆధ్వర్యంలో రంగవల్లి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామంలో ప్రజలకు ఓటు హక్కు ఆవశ్యకతను వివరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఈ నెల 19వ తేదీలోపు నూతన ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ఓటర్ జాబితా లో తప్పులు ఉంటే సరిచూసుకోవాలన్నారు. ఓటు హక్కు వజ్రా యుధం లాంటిదన్నారు. సరైన నాయకుడిని ఎన్నుకునేందుకు మనకు రాజ్యాంగం కల్పించిన హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ



కార్యక్రమంలో ఎంతో ఆందంగా రంగవల్లిని వేసిన గ్రామానికి చెందిన సంఘం సభ్యురాలు కొలిచలం ప్రసన్నను గ్రామ సర్పంచ్, ఏపీఎం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సీసీ ఏసయ్య, వివోఎ శాంతి, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సుధా బ్యాంకులో రుణమేళా

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



స్థానిక సుధా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో బుధవారం నిర్వహించిన రుణమేళా కార్యక్రమాన్ని బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇంటి మరమ్మత్తులకు, విస్తరణకై, చిరు వ్యాపారస్తులకు, దుకాణదారులకు తాకట్టు రుణాలు, వ్యాపార రుణాలు, టర్మ్‌లోన్లు, వాహన రుణాలు, వర్కింగ్ క్యాపిటల్ రుణాలు, గిడ్డంగి సర్టిఫికెట్ల రుణాలు, బంగారు ఆభరణాలపై రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కోదాడ పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు రుణమేళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుధా బ్యాంకు కోదాడ బ్రాంచ్ మేనేజర్ చెన్నూరు రవికుమార్, స్వామి వెంకటేశ్వర్లు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పైళ్ల అసమర్ధతకు రుద్రవెళ్లి మూసీ బ్రిడ్జీ నిదర్శనం : గూడూరు

**బీబీనగర్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

బీబీనగర్ మండలంలోని రుద్రవెళ్లి-జూలూరు గ్రామాల మధ్యలో ఉన్న రోడ్డులో లెవల్ వంతెన మీద ఉధృతంగా ప్రవహిస ఉతన్న మూసీ ప్రవాహాన్ని బుధవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మూసీ ప్రవాహంతో రాకపోకలు నిల్చిపోవడంతో ప్రజలు తీవ్ర ఆవస్థలు పడుతున్నారని, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం మీద ఉన్న సోయి ప్రజా సమస్యలపై లేదని గూడూరు నారాయణరెడ్డి ఆరోపించారు. వరంగల్-విజయవాడ జాతీయ రమదారులకు అను సందానంగా ఉన్న బీబీనగర్, భూదాన్ పోచంపల్లి ఆర్‌అండ్‌బి రోడ్డులో రుద్రవెళ్లి-జూలూరు గ్రామాల మధ్యన మూసీపై నిర్మిస్తున్న బ్రిడ్జీ నిర్మాణం పనులకు మోక్షం లభించడం లేదన్నారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అసవర్ధ పాలనకు నిదర్శనమన్నారు. ఊసీ బ్రిడ్జి నిర్మాణం శంఖుస్థాపన చేసి ఏడేళ్లు గడుస్తున్నా పిల్లర్లకే



పనులు పరిమితం కావడం అసవర్ధ పాలనకు నిదర్శనమన్నారు. రెండు జాతీయ రహదారులను కలిపే ఈ మార్గాన్ని విస్తరించేందుకు 2014 నవంబర్‌లో ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని, ఇదే మార్గదంలో రుద్రవెళ్లి-జూలూరు గ్రామాల మధ్య మూసీపై వంతెన నిర్మాణానికి అదనంగా రూ.4.5 కోట్లు మంజూరు చేసిందన్నారు. 2016 మార్చి 6న రోడ్డు విస్తరణకు, బ్రిడ్జి పనులకు మంత్రి జగదీష్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యేతో కలిసి శంఖుస్థాపన చేసి అసంపూర్తిగా పనులతో పిల్లర్లు దర్శనమిస్తున్నాయన్నారు. రోడ్డు విస్తరణ పనులు పూర్తి అయినా బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంబం కాకపోవడంతో ప్రజల నుంచి విమర్శలు వ్యక్త మౌతున్నా యన్నారు. రుద్రవెళ్లి-జూలూరు మార్గంలో మూసీపై బ్రిడ్జీ పనులు పూర్తి కానందున బీబీనగర్, భూదాన్‌పోచంపల్లి మండాల ప్రజలు ప్రభుత్వంపై మండి పడుతున్నారన్నారు. లోలెవల్ బ్రిడ్జి కారణంగా ప్రతి ఏడాది వర్షాకాంలో బ్రిడ్జీపై నుంచి మూసీ ఉధృతంగా ప్రవహించ డంతో రెండు, మూడూ రోజుల పాటు రాకపోకలు నిల్చిపోతున్నాయని, దీంతో ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. ఈ కార్య క్రమంలో బిజెపి మండల అద్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, లక్ష్మారెడ్డి, పోషాలు, బస్వయ్య, బుచ్చయ్య, మైసయ్య, వెంకటేశం, రాములు, నర్సింహా తదితరులున్నారు.

# గొర్రెల యూనిట్ల పంపిణీ చేసిన వైస్ ఎంపిపి గణేష్‌రెడ్డి

**బీబీనగర్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ జీవాల పంపిణీలో పెంపకం దారులకు మంజూరు చేసిన గొర్రెల యూనిట్లను బుధవారం వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంపకం దారులను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం జీవాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ప్రతి పెంపకం దారుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, వార్డు సభ్యులు దేశం శ్రీకాంత్‌గౌడ్, పశువైద్యాధికారి ఉషారాణి, శిరీష, డా॥బిచ్చయ్య, కురుమ సంఘం నాయకులు మీరాల మైసయ్య, దర్వాజ అయిలయ్య, కడెం బక్కయ్య, పాండురంగం, చీర నగేష్, కడెం బీరప్ప, కడెం శ్రీకాంత్ తదితరులున్నారు.



# ఆర్థిక సహాయం అందజేత

**సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



సంస్థాన్‌నారాయణపురం మండలం గుడిమల్కాపురం గ్రామానికి చెందిన వరికుప్పల బుచ్చమ్మ మృతి చెందగా, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో సమకూర్చిన రూ.10 వేల ఆర్థిక సహాయంను బుధవారం మార్కెట్ డైరెక్టర్ మన్నె ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో సర్పంచు మన్నె పుష్పలత చిత్రసేనారెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు సిద్దగోని శ్రీనివాసులు, నల్ల గణేష్, దూడల సంపత్, వార్డు సభ్యులు శ్రీకాంత్, నాతి మల్లేశం, దాగె లింగస్వామి, నజీర్, లింగస్వామి, నరేష్, వీరస్వామి, సైదులు, శ్రీధర్, బాబు, ఎల్లయ్య, రాములు, ఏనుగు నర్సిరెడ్డి, లక్ష్మయ్య, నగేష్‌లు పాల్గొని అందజేశారు.

# జిల్లా మహిళా కార్యదర్శిగా నియామకం

**నడిగూడెం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన ఉమ రఘువీర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యదర్శిగా నియామకమయ్యారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, మహిళా అధ్యక్షురాలు అనురాధ ఆమెను నియమిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, మహిళల సమస్యలను పరిష్కరిస్తానని ఉమ తెలిపారు. కాంగ్రెస్ గెలుపుకు కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.




# జీవనశైలి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మునగాల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర కళ్యాణ్ చక్రవర్తి బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. రక్త పరీక్షలు నిర్వహిస్తున్న తీరును, మాత్రలు అందిస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధిక రక్త పోటు, మధుమేహ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు తీసు కోవాలని, ఆరోగ్య కార్యకర్తల సలహాలు, సూచనలతో ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు తమ ఆభా కార్డులను ఆరోగ్య కార్యకర్తల వద్ద పొందవచ్చన్నారు. తీవ్రమైన మానసిక ఒత్తిడి ఉన్న వారు ఉచిత మానసిక వైద్య నిపుణుల ఆధ్వర్యంలో నిర్వహించే టోల్ ఫ్రీ నెంబర్ 14416కు ఫోన్ చేసి సలహాలు, సూచనలు పొందవచ్చని, దీని ద్వారా మానసిక ఒత్తిడి తగ్గించుకునే అవకాశం ఉందన్నారు. జీవనశైలి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లో ఏర్పాటు చేసిన హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లను సద్వినియోగం చేసుకుని సంబంధిత గ్రామాల్లోని ఆరోగ్య కార్యకర్తల ఆధ్వర్యంలో రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులతో తరుచుగా సమావేశాలు ఏర్పాటు చేసి వారికి ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రవీందర్, పల్లె దవాఖానా వైద్యులు పూజ, ల్యాబ్ టెక్నీషియన్ కవిత,ర స్టాఫ్ నర్సు, ఫార్మాసిస్టు, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి పార్టీలోకి వలసలు

కోదాడ రూరల్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో యువతకు అండగా ఉంటూ ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం యువజన సంఘాల నియోజకవర్గ అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త ఎస్కె మునీర్ ఆధ్వర్యంలో 200 మందికి పైగా యువకులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ సమాజానికి పునాది అయిన యువతకు ప్రభుత్వం వెన్నుదన్నుగా ఉండి వారిలోని శక్తి సామర్థ్యాలను వెలికితీసి ఉప యోగించు కునేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడ ుతుందన్నారు. సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రజలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గులాబి జెండా విజయానికి కంకణబద్ధులు కావాలని సూచించారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి గులాబి పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, యువకులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను దగా చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

కోదాడ రూరల్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త




కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలను దగా చేస్తూ దుర్మార్గమైన పాలన చేస్తున్నారని కోదాడ నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ నాయకులు వందిరి నాగిరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంఎస్ కళాశాల ఆడిటోరియంలో ఊరు మనదిరా కాంగ్రెస్ మనదిరా పోస్టర్, సిడిలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో మతతత్వాన్ని రెచ్చగొడుతూ కార్పోరేటర్లకు ఆర్థిక సహకారాన్ని అందిస్తూ 70 శాతంగా ఉన్న సాధారణ ప్రజానీకాన్ని మోసం చేస్తుందన్నారు. ఇండియా అనే పదం నుండి భారత్‌గా మార్చడానికి సుమారు రూ. 16 వేల కోట్ల ఖర్చు అవుతుందన్నారు. ఆ ఖర్చు సైతం భరించాల్సిన భాధ్యత దేశ ప్రజలపైనే పడుతుందన్నారు. ప్రజలపై వివిధ రకాల పన్నులను విధిస్తూ కార్పోరేట్లకు రాయితీలు అందిస్తున్న దుర్మార్గ ప్రభుత్వమన్నారు. రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత ్వం సంక్షేమ పథకాల పేరిట ప్రజలను మోసం చేస్తూ పలు అక్రమ మార్గాల ద్వారా వేల కోట్లను తాను ఆర్జిస్తూ తన ఎమ్మెల్యేల ద్వారా వందల కోట్లను కూడబెట్టు ుకుంటున్నారని ఆయన విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను తరిమికొట్టేలా కాంగ్రెస్‌ను సమర్ధించి సంక్షేమ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామరాజు, నాగు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 18న గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

కోదాడ టౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఈ నెల 18 నుండి ప్రారంభం అవుతాయని ఉత్సవ కమిటీ అధ్యక్షులు యాదా రమేష్ తెలిపారు. బుధవారం పట్టణంలోని మేళ్లచెరువు కాశీనాధం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఉత్సవ సమితి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పర్యావరణానికి హాని కలిగించని మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలన్నారు. తొమ్మిది రోజుల పాటు జరిగే గణపతి నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో దైవభక్తితో, దేశభక్తితో పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. అనుమతుల పేరుతో పోలీస్ వారు నిర్వాహకులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయ వద్దన్నారు. మండపాల నిర్వాహకులు ఎటువంటి సమస్యలు ఉన్నా ఉత్సవ కమిటీ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో ఉత్సవ సమితి కమిటీ సభ్యులు బొలిశెట్టి కృష్ణయ్య, ప్రధాన కార ్యదర్శి అక్కిరాజు యశ్వంత్, ఉపాధ్యక్షులు కొమరగిరి రంగారావు, అంబడికర్ర శ్రీనివాసరావు, తిపిరిశెట్టి రాజు, మేళ్లచెరువు కోటేశ్వరరావు, అనంతుల సతీష్, ఒరుగంటి బ్రహ్మం, యాదా సురేష్, యాదా నవీన్, అంబడికర్ర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పైర్లకు ప్రాణం పోసిన వర్షం

నడిగూడెం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు వరి పైర్లకు ప్రాణం పోశాయి. ఆగస్టు మాసంలో తీవ్ర ఉష్ణోగ్రతలు, ఉక్కపోత, వర్షాలు కురవకపోవడంతో చిరుపొట్ట దశలో ఉన్న వరి పైర్లు ఎండిపోయాయి. దీంతో రైతులు వరి పంటపై ఆశలు వదులుకున్నారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని రైతులు ఆందోళన చెందారు. ఈ క్రమంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు వరి పైర్లు ఎండిపోకుండా కాపాడాయి. భూగర్భ నీటి మట్టం కూడా పెరగనుంది. రైతులు ఉపశమనం పొందారు. ఉక్కపోత, ఎండ వేడిమితో అల్లాడిన జనం ఊపిరి పీల్చుకున్నారు. మరో రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొనడంతో బావులు, చెరువుల్లో నీటి మట్టం పెరగనుంది. వరి పైర్లు కూడా ఎండిపోకుండా ఆశించిన స్థాయిలో పంట దిగుబడి వచ్చే అవకాశం ఉంది. అదే విధంగా మెట్ట పైర్లకు కూడా వర్షాలు ప్రాణం పోశాయి. ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది.

## నీట్ ర్యాంకర్‌కు ఘన సన్మానం

నడిగూడెం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



నీట్ ఎంట్రెన్స్‌లో ర్యాంకు సాధించి ఎంబిబిఎస్‌లో సీటు పొందిన మండలంలోని బృందావనపురం గ్రామానికి చెందిన అనంతుల రిషితను స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో చైర్మన్ పుట్టా రమేష్ ఘనంగా సన్మానించారు. రిషిత మహాత్మ జ్యోతిభాపూలే కళాశాలలో ఇంటర్మీడియెట్ పూర్తి చేసి నీట్ ఎంట్రెన్స్‌లో ర్యాంకు సాధించి సిద్దిపేట మెడికల్ కళాశాలలో సీటు సాధించిందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో సీటు సాధించారు. చదువులో మరింత రాణించి గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అనంతుల ఆంజనేయులు, పుట్టా సీతయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టిఫైబర్ కనెక్షన్ పేరుతో తీసిన గుంతలను వెంటనే పూడ్చాలి

మునగాల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యాలయానికి ఏర్పాటు చేసిన టి ఫైబర్ కనెక్షన్ కోసం తీసిన గుంతలను వెంటనే పూడి ్చవేయాలని సామాజిక ఉద్యమ కారులు వేమూరి సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. గ్రామ ప్రధాన రహదారిలో సీసీ రోడ్లను పగుల కొట్టి, ప్రధాన వీధిలో, పాఠశాల, దేవాలయంలకు వెళ్లే దారిలో గుంతలు తీసి నిర్లక్ష్యంగా వదిలివేయడంతో గ్రామస్తులు, వాహనదారులు, వృద్ధులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రధాన రహదారిలో రాకపోకలు అధికంగా ఉన్నందున ఇటీవల కురుస్తున్న వర్షాలు కారణంగా బురదమయంగా మారి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. గత 15 రోజులుగా సంబంధిత గుత్తేదారు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో గ్రామంలో ఉన్న సీసీ రోడ్డు, మెటల్ రోడ్డు అస్తవ్యస్తంగా మారి గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం దురదృష్ట కరమన్నారు. ఇప్పటికైనా సంబంధిత గుత్తేదారుతో వెంటనే ఆ గుంటలను పూడిపించి యధావిధిగా రోడ్లను బాగుచేయించాలని కోరారు.

# కాంగ్రెస్ పాలనతోనే దేశం పురోభివృద్ధి

సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

నవ భారత నిర్మాణంలో నాటి నెహ్రూ, ఇందిరా, రాజీవ్‌గాంధీల పాలనతోనే నేడు సాధ్యమౌతుందని టి.పిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి అన్నారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా బుధవారం మండలం లోని గుజ్జ, మల్లారెడ్డిగూడెం, గొల్లగూడెం, నాగవారిగూడెం, సర్వేల్, మఱ్ఱిగూడెం గ్రామాల్లో ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దూర దృష్టితో అనేక సంక్షేమ పథకాలకు ప్రణాళికను సిద్ధం చేసి అమలు చేశారన్నారు. నాటి పునాధులతోనే నేడు భారత్ అన్ని రంగాల్లో రాణిస్తుందని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెల్లి ప్రజలు, రైతులు, యువకులు, నిరుద్యోగుల సమస్యలను తెలుసుకున్నారు. మట్టిరోడ్డులు వర్షాలకు కొట్టుకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఆయన తెలుసు కున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజా సమ్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. గ్రామ గ్రామాన ప్రజా చైతన్య యాత్రకు ప్రజలు, పార్టీ శ్రేణులు బ్రహ్మరథం పట్టారు. ఈ కాౖయక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లమల్ల నర్సింహారెడ్డి, రాసమల్లయాయద్య,



చిలు కూరి అంజయ్య, మందుగుల బాలక్రిష్ణ, అక్బర్ అలీ, ఏపూరి సతీష్, వాంకుడోతు బుజ్జి, జింకల యాదయ్య, బిట్టు సత్యం, చాపల నర్సింహా, వీరమల్ల స్వామి, చిలుకరాజు లక్ష్మయ్య, బోలె సత్యం, సతీస్, వెంకటేశం, సైదులు, యాదయ్య, రవి, ప్రజా, చాడ శ్రీను, లింగస్వామి, షేక్ షబ్బీర్, శేఖర్, సత్యం, చంద్రారెడ్డి, జంగయ్య, ఘాన్సీరాం, శంకర్, యాదయ్య తదితరులున్నారు.

## మేరా మాటి..మేరా దేశ్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

బీబీనగర్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



దేశానికి స్వాతంత్ర్యం సిద్దించి 75 ఏల్లు పూర్తి అయిన సందర్భంగా ప్రధాని మోడీ ఢిల్లీలో చేపడుతున్న స్వాతంత్ర్య ఆర్మీ జవాన్లకు, అమర వీరులకు స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేస్తూ ఆర్మీ వీరుల స్మృతి వనం , అమృతతవాటికల నిర్మాణం కోసం బీబీనగర్ మండల కేంద్రంలో చేపట్టిన మేరీ మాటి.. మేరా దేశ్ కార్యక్రమంలో దేశ ప్రజలందరూ భాగ స్వాములై విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి, పాశం భాస్కర్‌లు అన్నారు. ఇంటింటికి తిరిగి మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, పట్టణ అధ్యక్షులు పరంకుశం, లక్ష్మారెడ్డి, గోపాల్‌రెడ్డి, ప్రభాకర్, సత్యనారాయణ, ఉప్పలచారి, డి.శ్రీధర్, జిల్లా పోలీస్ మీడియా శివ తదితరులున్నారు.

## ఛలో నల్లగొండను జయప్రదం చేయండి

సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



జమయత్ ఎ ఉలేమా ఆధ్వర్యంలో నిర్వహించే ఛలో నల్లగొడం బహిరంగ సభను ముస్లీంలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని ముస్లీ ం మత పెద్దలు కోరారు. బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 10న నల్లగొండ పెద్ద గడియారం వద్ద నిర్వహించే ఈ సభకు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారారు. ఈ కార్యమ్రకంలో ముస్లీం మైనార్టీ నియోజవకర్గ నాయకుడు ఎండి.రహీం షరీఫ్, ముస్లీం మత పెద్దలు ముజాహిద్, రిజ్వాన్, గౌస్ దిన్ ఖురేషి, బడెసాబ్, యూసుఫ్, ఆమాన్, అడ్డు, మదర్, వాజిద్, అబ్బు, శమ్ము తదితరులున్నారు.

## నిధుల మంజూరు పట్ల సర్పంచుల హర్షం

చౌటుప్పల్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండంలోని గ్రామాలకు హెచ్ఎండిఎ నిధుల కింద రూ.25 కోట్లు మంజూరు చేయడం పట్ల మండల సర్పంచుల ఫోరం హర్ ం వ్యక్తం చేస్తూ బుధవారం స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో సిఎం కేసిఆర్, మంత్రి కేటిఆర్, జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మునగాల ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నిరంజన్, సర్పంచులు రిక్కల ఇందిరా సత్తిరెడ్డి, బచ్చు రామకృష్ణ, భూపాల్‌రెడ్డి, చక్రం జంగయ్య, యాదగిరి, సైదులు, నరసింహా, శ్రీనివాస్‌రెడ్డి, ఆకుల శ్రీలత శ్రీకాంత్, వేణు, బాలరాజు తదితరులున్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

**నడిగూడెం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** ఈ నెల 9న కోదాడ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నందున విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూతుకూరి వెంకటరెడ్డి కోరారు. కాంగ్రెస్ హయాంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని, ఇచ్చిన హామీలను అమలు చేయలేదని వెంకటరెడ్డి అన్నారు. జరగబోయే ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండు శ్రీనివాస్, ఏపూరి సుధీర్, హైమద్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయనిధి స్టాలిన్ దిష్టిబొమ్మ దగ్ధం

చింతపల్లి,6 సెప్టెంబర్,ప్రభాతవార్త:


సనాతన హిందూ ధర్మంపై ఏ ఒక్కరూ అనుచిత వ్యాఖ్యలు చేసినా సహించేది లేదని చింతపల్లి మండల బజరంగ్‌దళ్ , విశ్వహిందూ పరిషత్ నాయ కులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్‌పై ఉదయ నిధి స్టాలిన్ దిష్టిబొమ్మను వారి ఆధ్వర్యంలో దగ్ధం చేసి ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన ధర్మానికి వ్యతిరేకంగా మాట్లాడిన స్టాలిన్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.హిందూ పరిరక్షణ కోసం ప్రతి హైందవుడు పాటుపడాలని,హిందూ వ్యతిరేక ద్రోహులను దేశంనుండి తరిమికొట్టాలని అన్నారు. ఈ సందర్భంగా రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు.



కార్యక్రమంలో గజ్జ అభినవ్ , హైందవ నాయకులు ముచ్చర్ల యాదగిరి, ఉప్పల యాదయ్య, కుకడపు రామకృష్ణ, పిల్లి వెంకన్న, సముద్రాల నగేష్, వెన్న శేఖర్, చెట్లపల్లి ప్రసాద్, గొడుగు శ్రీనివాస్, రామకృష్ణ, శ్రీను, రాజు, లక్ష్మణ్, వినోద్, మహేష్, నాగరాజు, కుందేల చెన్నయ్య, మోర వెంకట రమణ, అజయ్, శ్రీనాథ్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

బీబీనగర్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



బీబీనగర్ మండల వ్యాప్తంగా బుధవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంతో పాటు మహాదేవపురం గ్రామంలో గల శ్రీ రుకి ్మణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వ హించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారిని ఊరుగింపు నిర్వహంఇచారు. వేడుకల సందర్భంగా మహా దేవపురం వేణుగోపాల స్వామి ఆలంయలో ప్రత్యేక సంగీత కచేరితో పాటు చిన్న పిల్లల డ్యాన్స్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు దేవరకొండ వేణుగోపాల్, ఆలయ కమిటీ ఛైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఉప సర్పంచు దండెం అనిత ప్రభాకర్, ఈఓ రుద్ర వెంకటేశం, ఆకుల ప్రభాకర్, ఠాగూర్ జస్వంత్ సింగ్, దండెం వెంకటేశం, వెంగళ ప్రతాప్‌రెడ్డి, మూల స్వామి, ఆకుల కృష్ణ, శివరాంరెడ్డి, రాజమల్లేశం, భాస్కర్‌రెడ్డి తదితరులున్నారు.

## నిజాయితీ చాటుకున్న బజరంగ్ కార్యకర్తలు

చింతపల్లి,6 సెప్టెంబర్,ప్రభాతవార్త:



చింతపల్లి మండల కేంద్రానికి చెందిన సౌమ్య అనే మహిళ తన బంగారు ఆభరణాలు, వెండి పట్టీలను జ్యువెలరీ షాపులో మెరుగు పెట్టించుకోవడానికి వెళుతూ దారిలో పోగొట్టుకుంది. అదే సమయం బజరంగ్‌ధళ్ కార్యకర్తలు భారీ ర్యాలి నిర్వహిండగా, వారికి దొరికిన ఆభరణాలు ఉన్న కవర్‌ను పోలీసులకు అందజేశారు.విషయం తెలుసుకున్న బాధితురాలు సౌమ్య పోలీస్‌స్టేస్‌కు వెళ్లి తన ఆభరణాలు పోయాయని తెలపడంతో ఎస్ఐ సతీష్‌రెడ్డి విచారించి బాధితురాలికి ఆభరణాలను అప్పగించారు.. అనంతరం బజరంగ్‌ధళ్ కార్యకర్తలను పిలిపించి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా బాధితురాలు సౌమ్య తన ఆభరణాలు ఇప్పించిన ఎస్ఐ సతీష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ చంద్రారెడ్డి,హెడ్ కానిస్టేబుల్ శంకర్ నాయక్, కుందేళ్ల వెంకటేష్, కుందేళ్ల చెన్నయ్య, అభినవ్, వినోద్ ,ఆంజనేయులు,రాజు, నాగరాజు, సుదర్శన్, చింటూ శివ,తదితరులు ఉన్నారు.

## ఉత్తమ క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించాలి

చౌటుప్పల్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

ఉపాధ్యాయులు చూపిన మార్ గ దర్శకంలో ఉత్తమ క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించాలని మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ప్రెషర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటు చేసేలా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. జూనియర్ కళాశాలలో మౌళిక సదుపాయాలను కల్పించి ఆదర్శ కళాశాలను తయారు చేయడం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, బండమీది మల్లేశం, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తదితరులున్నారు.



# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి**

తిప్పర్తి, సెప్టెంబర్ 06, (ప్రభాతవార్త): తిప్పర్తి మండలం గంగన్న పాలెం కాశివారిగూడెం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ ఏర్పడిన తర్వాత ప్రజల సౌకర్యం కోసం నూతన గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసి ఆయా గ్రామాలకు అనేక మౌలిక వసతులు కల్పించారని, సిసిరోడ్లు, వైకుంఠధామాలు,మన ఊరి మనబడి కింద పాఠశాలల ఆధునీకరణ ప్రతి గ్రామానికి ట్రాక్టరు ట్యాంకర్ పల్లె ప్రకృతి వనాలతో గ్రామాలను అభివృద్ధి చేశారని గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానమేరకు నల్లగొండ నియోజకవర్గాన్ని రూ. 1300కోట్లు వెచ్చించి నల్లగొండ నా గురించి పరుస్తున్నారని ఈ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి



కావాలంటే మళ్ళ కెసిఆర్ ప్రభుత్వమే రావాలని నల్లగొండలో మీరు ఆశించిన మార్పు జరుగుతున్నందున తనను మళ్ళీ ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో తిప్పర్తి జెడ్పిటిసి పాశంరామ్‌రెడ్డి గ్రామ సర్పంచ్ మర్రియాదగిరి, మండల పార్టీ అధ్యక్షులువలరెడ్డి రవీందర్‌రెడ్డి, డిసిసిబి డైరక్టర్ పాశం సంపత్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు ముత్తినేని శ్యాంసుందర్ వైస్ ఎంపిపి ఏనుగు వెంకట్‌రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వనపర్తి నాగేశ్వర్‌రావు,పిఏసిఎస్ చైర్మన్ కందుల రేణుక లక్ష్మయ్య, సర్పంచులు రొట్టెల రమేషన కోన జానయ్య, వెంకట్రామ్‌రెడ్డి, బత్తిని పురుషోత్తం, ఒంటెపాక సుశీల, పరశురాములు, మత్స్యశాఖ చైర్మన్ మర్రిశ్రీను, ఉపసర్పంచ్ మామిడి వెంకటేశ్వర్లు, మండల పార్టీ ఉపాధ్యాక్షులు, కోఆప్షన్ మెంబర్స్ సోహేల్, కొమ్ముగిరి, మహమ్మదుబాబర్, గుర్రంవెంకట్‌రెడ్డి, వుదిరి నవీన్ కుమార్,వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణస్వామి దేవాయలంలో 9వ వార్షిక బ్రహ్మోత్సవాలు

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: ఆర్టీసి కాలనీలోని శ్రీకృష్ణ స్వామి దేవాలయంలో 9వ వార్షిక బ్రహ్మోత్స వాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మొదటిరోజు యాగశాల ప్రారంభంతో పాటు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా సుదర్శన హోమం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనం తరం నిత్యా పూర్ణాహుతది సమర్పించి శ్రీరాధా సమేత శ్రీ కృష్ణస్వామి వారికి అభిషేకం మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. పాలు పెరుగు, నెయ్యి, చక్కెర తదితర మంగళ ద్రవ్యాలతో స్వామి అమ్మవాలను ప్రత్యేకంగా అభిషేకించి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి,వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్‌రెడ్డి, పబ్బుసందీప్ సాయిశ్రీ టెంపుల్ అధ్యక్షులు మా రెడ్డి అంజిరెడ్డి, జి.వెంకటేశ్వర్లు, బొమ్మగాని సత్తయ్య,



వరప్రసాద్, కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్‌రెడ్డి, జిల్లేపల్లి యాదయ్య, తారక్, సువర్ణ,రజిత, రామ్‌రెడ్డి, రాఘవరెడ్డి, అన్నపూర్ణ, చంద్రశేఖర్‌రావు దేశగోని అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సిడబ్ల్యూసి ఆధ్వర్యంలో బిసి గురుకుల పాఠశాల, కళాశాల ఎన్‌సిసి విద్యార్థులతో నీటి సంరక్షణపై అవగాహన ర్యాలీ

నాగార్జునసాగర్, సెప్టెంబర్ 06, (ప్రభాతవార్త): ఆజాద్‌కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కేంద్ర జల మంత్రిత్వశాఖ నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ,సిడబ్ల్యూసి, ఇరిగేషన్ శాఖ సంయుక్తముగా నాగార్జునసాగర్‌లో రెండు రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా స్థానిక బిసి గురుకుల పాఠశాల,కళాశాల ఎన్‌సిసి విద్యార్థులతో నీటి సంరక్షణపై అవగాహన కల్పించి భారీ ర్యాలీ నిర్వహించారు. నీటి పరిరక్షణ దాని ఆవశ్యకత మొదలగు అంశాలపై విద్యార్థులలో, ప్రజలలో అవగాహన పెంపొందించడానికి చిత్రలేఖనం పోటీలు పెట్టి గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులను ప్రశంస పత్రాలను స్థానిక విజయ విహార్ సమావేశ మందిరంలో అందజేశారు. ఈకార్యక్రమంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ డైరక్టర్ ఆర్ తంగమని, కృష్ణానది కోఆర్డినేషన్ సర్కిల్ డైరక్టర్ శ్రీనివాస్‌బైరి, డైరక్టర్ రమేష్‌కుమార్,





సాగర్ డ్యాం డిఈఈ పరమేష్, బిసిగురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్, ఈఈ లు డిఎస్ ప్రసాద్ కార్తీక్,సిడబ్ల్యూసి అధికారులు,డ్యాం ఆర్.ఐ భాస్కర్, ఎస్సై విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో 50శాతం రాయితీ ఇవ్వాలి

**- కలెక్టర్‌కు టియుడబ్ల్యుజెహెచ్ 143 సంఘం ఆధ్వర్యంలో వినతి**

నల్లగొండటౌన్ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త: జిల్లాలో వివిధ దినపత్రికలలో పని చేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో 50శాతం రాయితీ ఇవ్వాలని టియుడబ్ల్యు జెహెచ్ 143 జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్‌గౌడ్ కోరారు. సంఘం ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్‌కు వినతిపత్రం అందజేసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలందరికీ చేర్చడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉందని అలాంటి జర్నలిస్టుల పిల్లలకు



ఫీజులో రాయితీ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రా ష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలలో స్కూల్ ఫీజులను రాయితీ ఇస్తున్నప్పటికీ నల్లగొండ జిల్లాలో మాత్రం అమలు కావడం లేదని, తక్షణమే అమలయ్యేలా డీఈవో కార్యాలయంనుంచి అన్ని పాఠశాలలకు ఆదేశాలు జారీ చేయించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ సానుకూలంగా స్పందించి డీఈవోతో మాట్లాడి సర్కులర్ జారీ చేసే విధంగా ప్రైవేట్ పాఠశాలలకు స్పష్టమైన ఆదేశాలు అందేవిధంగా చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ కార్య క్రమంలో జర్నలిస్ట్ నాయకులు గాదె రమేష్, రవిశంకర్, దండంపల్లి రవి కుమార్, అంజయ్య, శ్రీనివాస్, సైదులు, లక్ష్మినారాయణ, ఆరీఫ్, వెంకట మధు, సురేష్, భాస్కర్, శివ, ఫొటోగ్రాఫర్లుభవానీ ప్రసాద్, కారింగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## బిజెపి విస్తృత స్థాయి సమావేశం విజయవంతం చేయాలి

ఎర్ర భిక్షపతి

దేవరకొండ,6సెప్టెంబర్,(ప్రభాతవార్త): ఈ నెల 8న బిజెపి ఆధ్వర్యంలో స్థానిక రమ్యఫంక్షన్ హాల్‌లో నిర్వహించే బిజెపి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించ నున్నట్లు బిజెపి మండల ఉపాధ్యక్షుడు ఎర్ర భిక్షపతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరై విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి అసెంబ్లీ ఆధ్వరనయంలో నిర్వహించే ఈ



సమావేశానికి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరువుతున్నారని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలనుంచి పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి పాల్గొనాలని ఆయన కోరారు. తెలంగాణలో బిఆర్‌ఎస్ 'అవినీతి అరాచకాలు పెరిగి పోయాయని, ప్రజలు ఆ పార్టీపట్ల విసుగు చెందిన ఉన్నారని, రానున్న ఎన్నికల్లో కనుమరుగవుతుందని అన్నారు. ఖచ్చితంగా రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ తరుపున నిలబడ్డ ప్రతి అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయం అని, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో రామ రాజ్యం వస్తుందని భిక్షపతి తెలిపారు.

## ఆత్మహత్యకు పాల్పడిన డిగ్రీ విద్యార్థినిల ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

**- ప్రభావతి, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి**

నల్లగొండటౌన్ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలు అనుమానాస్పదంగా ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగాశిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం ఐద్వా జిల్లాప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ సోషల్ మీడియా, టివిల ప్రభావం, సెల్‌ఫోన్ల ప్రభావం వలన యువతీ యువకులు పక్కదారి పడుతున్నారని అదుపులేని ఇన్‌స్టాగ్రామ్‌లు, వాట్సాప్‌లు మనుషుల ప్రాణాలు తీస్తున్నాయని అన్నారు. విద్యార్థినిల వాయిస్ రికార్డ్ బయటకు వచ్చిందని దాని ప్రకారం ఇన్‌స్టాగ్రామ్‌లో వారి డిపిలను మార్చి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, వారు గడ్డిమందు తాగిన తదుపరి మాట్లాడిన మాటలు పరిగణనలోకి తీసుకొని విచారణ జరపాలని కోరారు.జిల్లా పోలీస్ యంత్రాంగం సమగ్ర విచారణ జరపాలని, వారి కాల్ డేటా ఆధారంగా దోషులు ఎవరైనా ఉంటే దొరకబట్టి శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఐద్వా జిల్లాఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, జిల్లా కమిటి సభ్యురాలు కుసుకుంట్ల ఉమారాణి, బొల్లేపల్లి మంజుల తదితరులు పాల్గొన్నారు.

## బోనాలు సమర్పించాలి

కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త: కొండమల్లేపల్లి గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా మన గ్రామదేవత ముత్యాలమ్మ, తల్లికి బోనాలు తీయబడును. అందుకు మనగ్రామంలోని మహిళలందరూ బోనాలను ముత్యాలమ్మ తల్లికి సమర్పించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని గ్రామ సర్పంచ్, పాలకవర్గం సభ్యులు తెలిపారు. ఈనెల 11న బోనాలు సమర్పించడం జరిగిందన్నారు.



## సంస్కృతి,సాంప్రదాయాలను మరింత విస్తరింపజేయాలి

### సాందీపని హెచ్ఎం పోగుల రాములుగౌడ్

*కట్టంగూర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*

భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను మరింత విస్తరింప చేయాలని సాందీపని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోగుల రాములుగౌడ్ పేర్కొన్నారు. ఈసందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు, శ్రీకృష్ణాష్టమి వేడుకలను సంయుక్తంగా నిర్వహించుకున్నారు.అనంతరం పాఠశాల చిన్నారులు యొక్క వేషధారణలో శ్రీకృష్ణుడు, గోపికలు, కుచేలుడు అందరిని ఆకట్టుకున్నాయి.తదుపరి గోపికలు కృష్ణుడు యొక్క నృత్యం అందర్నీ ముగ్ధుల్ని చేసింది.చిన్నారుల ఉట్టి వేడుకలకు చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులచే కృష్ణాష్టమి,ఉట్టి వేడుక, కుచేలుడు, కృష్ణుడి యొక్క స్నేహబంధం గురించి చక్కగా మాట్లాడడం పట్ల



సంతోషాన్ని ఉపాధ్యాయులు వ్యక్తంచేశారు.తదుపరి సర్వేపల్లి రాధాకృష్ణ చేసిన విశిష్ట సేవ గురించి విద్యార్థులకు తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మాంద్ర సంపత్‌కుమార్, గట్టిగొర్ల యాదగిరి, నిమ్మనగోటి వెంకట్‌ప్రసాద్, వీరస్వామి, నాగమణి, పద్మ, రేణుక, మంగ, సరిత, స్వప్న, లావణ్య, శిరీష, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.




## విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత సిఎం కేసిఆర్‌దే

*నకిరేకల్, సెప్టెంబర్ 06 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగంలో వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టి విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత సిఎం కేసిఆర్‌కు దక్కుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్‌లో బుధవారం మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ 136వ జయంతి సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన జిల్లా, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం కార్యక్రమంలో ఆయన పాల్గొని ఉపాద్యాయులకు మెమోం టోలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో గురుకులాలు దేశానికే రోల్ మోడల్‌గా నిలిచాయన్నారు. గురుకులాలల్లో విద్యార్థులకు చేరడానికి చూపిస్తున్న స్పందనే విజయానికి నిదర్శనమన్నారు. ఈ విజయంలో ఉపాధ్యాయుల పాత్ర మరవలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికులు ఉద్యమానికి సిద్ధం కావాలి

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త*

స్వాతంత్ర్య సమరయోధులు బైరు మల్లయ్య స్ఫూర్తితో గీత కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా కార్యదర్శి చౌగోని సీతారాములు అన్నారు.తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న అధ్యక్షతన బుధవారం నార్కట్‌పల్లి మండల పరిధిలోని ఔరవాణి గ్రామంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు బైరు మల్లయ్య మూడవ వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.మల్లయ్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఆయన ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.గత కార్మికుల బడ్జెట్‌ను వెంటనే విడుదల చేయాలని, గీత కార్మికులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బైరు మల్లయ్య కుమారులు నరేందర్, అశోక్, కల్లుగత కార్మిక సంఘం వివిధ హోదాల నాయకులు పామనగుండ్ల అచ్చాలు, చేతి వృత్తిదారుల సంఘం సభ్యులు మురళీధర్, ఉప్పల గోపాల్, రాచకొండ




వెంకట్ గౌడ్, జెర్రిపోతుల ధనుంజయ్, మామిడి హనుమంతు, తండు నరసింహ, కెవిపిఎస్ జిల్లా నాయకులు దండు రవి, బొల్లు రవీందర్ , వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, ఎంపిటిసి ఎస్.ఆర్.వెంకటేశ్వర్లు, జయలక్ష్మి , గ్రామ శాఖ కార్యదర్శి కల్లూరి కంట మహేశ్వర్ ,గ్రామ ప్రజలు, కల్లుగీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం - జడ్పీ చైర్మన్


*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త*



మండలంలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన ఏనుగుల మనీషా, నక్కలపల్లి గ్రామానికి చెందిన దంతబోయిన శివానిలు క్రిమిసంహారక మందును సేవించి మృతి చెందిన విషయం తెలుసుకున్న జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యతో కలిసి వారి మృతదేహాలను సందర్శించి నివాళులు అర్పించారు.వారి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తామని భరోసా ఇచ్చారు.మృతులకు నివాళులు అర్పించిన వారిలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త*



మండలంలోని మాంద్ర గ్రామంలో రజక సంఘం మడేలు స్వామి ఈదమ్మ గుడి నిర్మాణానికి బుధవారం అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యుల అర్చకత్వంలో ప్రారంభమయ్యాయి.రజక సంఘం సభ్యులు కుమ్మరికుంట్ల పిచ్చయ్య, శంకరయ్య, రమేశ్, సత్తయ్య, రాపేష్, నరేష్, యాదయ్య, ముత్తయ్య, వోంకన్న, వడ్డేపల్లి రామలింగయ్య, వెంకన్న సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణుని భోదనలను అలవర్చుకోవాలి

*చిట్యాల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త*



శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు స్థానిక గ్రీన్‌గ్రో పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు రాధ, శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో శ్రీ కృష్ణుని జన్మ వృతా_ంతాన్ని విద్యార్థులు ఆకట్టుకునే విధంగా ప్రదర్శించారు. రాధా, కృష్ణుడి వేషధారణలో ఉన్న విద్యార్థులు ఆట పాటలతో స్కూల్ ఆవరణ సందడి నెలకొంది. అనంతరం పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మహాభారతం, శ్రీ కృష్ణుడు చేసిన భోదనలను నిత్య జీవితంలో అలవాటుగా మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్‌కుమార్‌రెడ్డి, ఏవో పోలా గోవర్ధన్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సౌమ్య విద్యామందిర్‌లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త*

శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ బొడిగె విజయ్‌కుమార్ మాట్లాడుతూ శ్రీకృష్ణుని జన్మ వృత్తాంతాన్ని, కృష్ణుని భోదనలు నిత్య జీవితంలో అలవాటుగా చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు ఉట్లు కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని పోటీపడుతూ ఉట్లు కొట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, ఈరమల్ల లూసిక, కోనేటి యాదగిరి, మునుకుంట్ల వేణు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

*నకిరేకల్, సెప్టెంబర్ 06 ప్రభాతవార్త :*



నకిరేకల్ పాలెం గ్రామానికిచెందిన ఏర్పుల పాపయ్య ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబానికి బుధవారం బిజిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్‌రావు ఆదేశాల మేరకు అరకింట బియ్యంను ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలెం ఉప సర్పంచ్ ఫక్కీరు మల్లారెడ్డి, చింత శివ, మొలకల శ్రీశైలం, అశోక్‌రెడ్డి, లింగారెడ్డి, సంతోష్, సైదులు, లెనిన్, భరత్, నరేష్, ఉదయ్, రాములు తదితరులు ఉన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

*డిండి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త*



మండలంలోని చెరుకుపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు కాంపల్లి జయరాజు, వేముల తిరుపతయ్యలు మంగళవారం జిల్లా కేంద్రంలో నల్గొండ జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌ల చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవార్డు తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు.

# పేదప్రజల కళ్లలో ఆనందం కోసమే బిసి రుణాలు : ఎమ్మెల్యే



**చండూరు, 6సెప్టెంబర్, ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాల ప్రజల కళ్లలో ఆనందం చూడడం కోసంమే ముఖ్యమంత్రి కెసిఆర్ చేతి వృత్తిదారులకు రుణాలు పంపిణి చేస్తున్నారని మునుగోడు శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని బిఆర్‌సి ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ స్థాయి చేతి వృత్తిదారులకు రుణాల లబ్దిదారులకు ఎమ్మెల్యే చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి రుణాలప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, రానివారు నిరాశ చెందవద్దని అన్నారు. పథకాలకోసం దళారులను నమ్మి మోసపోవద్దని ,త్వరలో గృహలక్ష్మి, ధళితబంధు తదితర పథకాలు కూడా లబ్దిదారులకు అందజేస్తామని తెలిపారు. సిఎం కెసిఆర్ ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు చండూరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేశారని ,ఇందుకు సహకరించిన జిల్లా మంత్రికి, కెటిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు మెండు మోహన్‌రెడ్డి, ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి, కర్నాటి స్వామి, మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ, జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం, కౌన్సిలర్ కోడి వెంకన్న, బిఆర్‌ఎస్ నాయకులు బొమ్మరబోయిన వెంకన్న, ఉజ్జిని అనిల్‌రావు, బూతరాజు దశరథ, ఎత్తపు మధుసూదన్‌రావు, వివిద మండలాల ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ బిటిరోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు : ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**దేవరకొండ, 6సెప్టెంబర్, ప్రభాతవార్త :** దేవరకొండ నియోజకవర్గంలోని దేవరకొండ, కొండమల్లేపల్లి, చందంపేట, డిండి, పిఏపల్లి, నేరేడుగొమ్ము మండలాలల్లోని పలు గ్రామాలలో మట్టిరోడ్డను బిటి రోడ్డుగా మార్చేందుకు రూ.1.26కోట్లు మంజూరు అయినట్లు బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలలో మట్టి, మొరం రోడ్లతో ఇబ్బందులు పడుతున్న రైతులు, ప్రయాణికులకు మేలు జరుగనుందని అన్నారు. బిటి రోడ్లుగా మార్చేందుకు నిధులు మంజూరు చేయాలని సిఎం కెసిఆర్‌ను కోరగానే వెంటనే స్పందించి నిధులు మంజూరు చేశారని తెలిపారు. త్వరితగతిన టెండర్‌ల ప్రక్రియ చేపట్టి సకాలంలో పనలు పూర్తి చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్, విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడినడ, గిరిజనశాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి సలహాదారుడు మారుపాకుల సురేష్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్ అలీ, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, నేనావత్ శ్రీను నాయక్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, సామల రవి, రామావత్ తులసిరామ్, ఉన్న శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ కష్టాలు తీరెది ఎలా?..

## విద్యుత్ సమస్యల పరిష్కారంలో అధికారుల విఫలం

## -ఎఇపై పలువురు సర్పంచులు మండల సర్వసభలో ఆగ్రహం




**మిర్యాలగూడ రూరల్, ప్రభాతవార్త :** ఉచితంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామన్న ప్రభుత్వం ప్రకటనకు, వాస్తవ పరిస్థితిలో అచరించడంలో అధికారుల నిర్లక్ష్యం వినియోగదారులకు శాపంగా మారింది. మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయంపై విద్యుత్ ఎఇ కిషన్‌లాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో వైస్‌ఎంపిపి అమరావతి సైదులు అధ్యక్షతన నిర్వహించారు. శ్రీనివాస్‌నగర్, వెంకటాద్రిపాలెం, జైత్రాతండా, ముల్కలకాలువ, ఉట్లపల్లి, అన్నారం తదితర గ్రామాల సర్పంచులు బోగవెల్ల వెంకటరమణచౌదరి(బాబి), బారెడ్డి అశోక్‌రెడ్డి, పాశం నర్సింహ్మారెడ్డి, బోగబోయిన రాజుయాద్, తక్కెళ్లపల్లి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ నిరంతరం విద్యుత్ సరఫరాలో అధికారుల పర్యవేక్షణ కొరబడి సమస్యలు నెలకొనడంతో పంటలు ఎండిపోవడంతో పాటు తాగునీటి సరఫరాలో తీవ్ర ఇబ్బందులేదుర్కొంటున్నట్లు అసహసం వ్యక్తం చేశారు. సంబంధిత ఎఇ కిషన్‌లాల్ సమస్యల పట్ల స్పందించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, వెంటనే అతని పనితీరును మార్చుకోవాలన్నారు. అదే విధంగా మిషన్ భగీరథ నీటి సరఫరాలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తాగునీటి ఇబ్బందులు తప్పడం లేదన్నారు. మిషన్ భగీరథ గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు సమన్వయం లోపంతో గ్రామాల్లో మంచినీటి సమస్యలు నెలకొన్నాయన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, తహశీల్దార్ హరిబాబు, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, ఎంపిటిసిలు వెలిశెట్టి వీరవనిత, కట్టెబోయిన వెంకటరమణవెంకన్నయాదవ్, సర్పంచులు చౌగాని బిక్షంగౌడ్, వలసాని పద్మఅర్జున్‌యాదవ్, ఎఇలు అదినారాయణ, మౌనిక, ఉమ, సిడిపిఓ మమత, కార్యాలయ సూపరింటెండెంట్ పి.కరుణాకర్‌రావు, ఎపిఎంలు కృష్ణమూర్తి, శేషన్న,




# అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్‌ఎస్ పార్టీలోకి చేరికలు : ఎమ్మెల్యే



**నాగారం 06 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి బిఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. బుధవారం నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులను ఆయన తన నివాసంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ మరోసారి ఆశీర్వదించి అవకాశం ఇస్తే తుంగతుర్తి నియోజకవర్గం వంద శాతం అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. బిఆర్‌ఎస్‌లో చేరిన వారిలో వర్ధమానుకోట గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్తలూరి మల్లయయ్య, బండారి సోమయ్య, వీరన్న, పుల్లయ్య, శ్రీను, కొమురయ్య, ప్రశాంత్, హరీష్, రాజు, శేఖర్, సోమయ్య, రమేష్, సోమరాజు, జక్కలి రాజు వారితో పాటు 50 మంది బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, మార్కెట్ వైస్ చైర్మెన్ రాంరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కిరణ్‌కుమార్, గ్రామశాఖ అధ్యక్షులు ఎల్లయ్య, లింగమల్లు, అంజి, సత్తయ్య, యాదగిరి, నాగరాజు, లింగరాజు, మహేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాలేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల యాదాద్రి అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం



## -భూ నిర్వాసితులకు నష్టపరిహార పంపిణీని వేగవంతం చేయాలి

## -కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

**భువనగిరి ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లాలో గల టీఎస్ 11సి కాళేశ్వరం ప్రాజెక్టు, దేవాదుల ప్రాజెక్టు, యాదగిరిగుట్ట డెవలప్మెంట్ పనులకు సంబంధించిన భూసేకరణ గురించి జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, అడిషనల్ కలెక్టర్ మినీ మీటింగ్ హాల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానంగా చివరి సమీక్షా సమావేశంలో ఇచ్చిన ఆదేశాల అమలు తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూమి నష్ట పరిహారం పంపిణీ వేగవంతం చేయాలని భూసేకరణ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణంలో మునిగిపోతున్న తిమ్మాపూర్, లప్ప నాయక్ తండా, చోగ్ల నాయక్ తండాలకు సంబంధించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, ఇళ్ల స్థలాల గుర్తింపు, పట్టాల పంపిణీ తదితర అంశాలపై చర్చించారు. రివ్యూ మీటింగ్‌లో ప్యాకేజ్ 14, 15, 16 యొక్క కెనల్స్ భూసేకరణ కూడా వేగవంతం చేయాలని ఎస్‌డిసిని ఆదేశించారు. ఈ రివ్యూ మీటింగ్‌లో ప్రాజెక్టు ఎస్‌ఈ శ్రీనివాస్, ఆర్డిఓ అమరేందర్, ఈఈ ఖుర్షీద్, శేఖర్ రెడ్డి, నాగలక్ష్మి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# రూ.4లక్షల ఎల్‌వోసీ పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే పైళ్ళ

**వలిగొండ, ప్రభాతవార్త :** మండలంలోని నర్సయ్యగూడెం గ్రామానికి చెందిన యడవెల్లి మణికంఠ అనే 10 సంవత్సరాల బాలుడు పుట్టుకతో చెవిటి, మూడ కావడంతో హైద్రాబాద్‌లోని ఈఎన్‌టీ ఆసుపత్రిలో ఆపరేషన్ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ముందస్తుగా రూ.4లక్షల ఎల్‌వోసీ పత్రాన్ని బాధితుడి తండ్రి యడవెల్లి నర్సింహాకు బుధవారం భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి హైద్రాబాద్ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.డీ.సలీం, ఎం.డీ.కలీం, తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీలు బాలింతలు ఆరోగ్యంగా ఉండాలి



**వేములపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** గర్భిణీలు, బాలింతలు ప్రతిరోజు పోషకాహారం తీసుకోవడంతో తల్లిబిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని లేనిపోని అపోహలతో రకరకాల పత్యాలు చేసి ఆరోగ్యం పాడుచేసుకోవద్దని పల్లె ప్రగతి అధికారిణి డాక్టర్ వీణ అన్నారు. బుధవారం వేములపల్లి మండలం సల్కునూరు గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌లో నిర్వహించిన పోషణమాసం కార్యక్రమంలో ఆమె పాల్గొని బాలింతలకు, గర్భిణీలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు చాడ జ్యోతి, సుజాతలు మాట్లాడుతూ ప్రతిబాలింత తమ పిల్లలకు ముర్రుపాలు తప్పకుండా ఇవ్వాలని, రెండు సంవత్సరాల పాటు పిల్లలకు పాటు తప్పకుండా ఇవ్వాలని తద్వారా పిల్లల్లో ఇమ్యూనిటీ పెరిగి ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈకార్యక్రమంలో మొదటి ఎఎన్‌ఎం ఉమాదేవి, రెండవ ఎఎన్‌ఎం శిల్ప, గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

# బస్సును దాచిన యాజమాన్యం



అధికారులను తప్పుదోవ పట్టించే యత్నంలో ప్రధానోపాధ్యాయురాలు

**రాజాపేట ప్రభాతవార్త :** రాజాపేటలోని మాంటిసోరి స్కూల్ యాజమాన్యం ప్రధానోపాధ్యాయురాలు అధికారులను, మీడియాను తప్పుదోవ పట్టిస్తూ నిజాన్ని బయటపెట్టే మీడియా ప్రయత్నాన్ని అడ్డుకునే యత్నం బుధవారం చేశారు. 5వ తేదీన రేణిగుంట గ్రామంలో ఫిట్నెస్ లేని బస్సు డ్రైవర్ అజాగ్రత్తతో కరెంట్ పోల్‌కు ఢీ కొట్టగా కరెంటు స్తంభం విరిగిపోగా అదృష్టవశాత్తు ఎలాంటి ప్రమాదం జరగకుండా పిల్లలు క్షేమంగా ఉన్నారు. కాగా అట్టి విషయంపై బుధవారం పాఠశాలకు వెళ్లిన మీడియాకు ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ.. కరెంటు స్తంభాన్ని ఢీ కొట్టిన బస్సు భువనగిరి షెడ్డుకు రతలించినట్లు తప్పుదోవ పట్టించారు. వెంటనే డ్రైవర్ని పిలిపించిన ప్రధానోపాధ్యాయురాలు పాఠశాల వెనుక భాగంలో మూత్రశాలల వద్ద ఎవరికీ కనిపించకుండా దాచిన బస్సును మీడియా, అధికారుల కంట పడకుండా బయటకు తీసుకు వెళ్లే ప్రయత్నం చేయగా ఇట్టి విషయాన్ని తెలుసుకున్న జర్నలిస్టులు చాటుగా దాచిన బస్సును వీడియో తీసే ప్రయత్నంలో సదరు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ విషయంపై డిఈఓకు ఫోన్ ద్వారా వివరణ కోరే ప్రయత్నం చేయగా డీఈఓ స్పందించలేదు. అబద్ధాలు ఆడరాదు సత్యమునే పలకాలి అంటూ విద్యాబోధన చేసే ప్రధానోపాధ్యాయురాలు బస్సును భువనగిరి షెడ్డుకు పంపించామని చెప్పి మీడియాను తప్పుదోవ పట్టిస్తూ అబద్ధాలు అడడం పట్ల పిల్లల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ పిల్లలకు చదువు సరిగా రాకపోవడంతో పాటు క్రమశిక్షణ, సరైన బుద్ధులు కూడా వచ్చే పరిస్థితులు లేవని భయపడుతున్నారు. కేవలం అధిక ఫీజుల వసూలు, వ్యాపార కేంద్రంగా పాఠశాలను మార్చడమే యాజమాన్యంకు తెలిసిన ఏకైక పని అని వారంటున్నారు. ఒత్తిళ్లకు లొంగకుండా విద్యాశాఖ అధికారులు, ఆర్డీఓలు వెంటనే పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# సాధారణ ఎన్నికలకు నోడల్ అధికారులు సిద్ధంగా ఉండాలి: కలెక్టర్





**ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ :**
సాధారణ ఎన్నికల ప్రక్రియ సమీపిస్తున్నందున ఎన్నికల బాధ్యతలు నిర్వహిస్తున్న నోడల్ అధికారులు ఎన్నికలకు సిద్దంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమర్థ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం పై సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులలో ఎటువంటి తప్పిదాలకు తావివ్వకుండా సమర్థంగా పని చేయాలన్నారు. రాబోయే ఎన్నికలలో వివిధ పనులకు విధులు నిర్వహించే అధికారుల డేటాసిద్దం చేయాలని సూచించారు. సార్వత్రిక ఎన్నికలకు జిల్లాలో 1766 పోలింగ్ కేంద్రాలు ఉండగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 520 ఉన్నవి. జిల్లాలో మొత్తం 314 లోకేషన్స్ ఉండగా, 179 రూట్లను గుర్తించినట్లు తెలిపారు. వీటిపై ఆర్ఓలు సెక్టోరల్ అధికారుల కోసం ఇంజనీర్లను, సెక్టోరల్, పోలీస్ అధికారుల కోసం ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ పోలీస్ సిబ్బంది నీ కేటాయించాలని ఆయన అన్నారు. వీరికి రూట్ మ్యాప్‌లు, పోలింగ్ కేంద్రాలు వంటిపూర్తి సమాచారాన్ని అందజేయాలన్నారు. ఈవియంలను నియోజకవర్గ కేంద్రాలలో ఎక్కడా భద్రపరచాలి, డిస్ట్రిబ్యూషన్ పార్కింగ్ ట్రాఫిక్ వంటి విషయాలపై ఆర్ఓలు సంబంధిత అధికారులు, పోలీస్ సిబ్బందిచేత సమావేశాలు నిర్వహించి సమగ్ర వివరాలు అందజేయాలని ఆయన తెలిపారు. జిల్లా ఎస్పీ అపూర్వరావు మాట్లాడుతూ, ఇప్పటికే అనుమానస్పద వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా నిరంతర నిఘా కొనసాగిస్తామని తెలిపారు. సరిహద్దులలో చెక్ పాయింట్‌లను ఏర్పాటు చేయడానికి తరు ఆదేశాలు జారీ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఆధనపుకలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్,స్పెషల్ కలెక్టర్ హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రాధాకృష్ణారెడ్డి మరణం సిపిఎంకు తీరనిలోటు



– రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి

**నల్లగొండటౌన్ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** సీపిఎం సీనియర్ నాయకులు, కార్మిక నాయకులు కామ్రేడ్ యానాల రాధాకృష్ణారెడ్డి (వైఆర్‌కె.రెడ్డి) మరణం సిపిఎంకు తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం అనారోగ్యంతో మరణించిన వైఆర్‌కె.రెడ్డి పార్థీవ దేహంపై పార్టీ ఎర్రజెండా కప్పి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. సీపిఎం నల్లగొండ జిల్లా కమిటి సంతాపం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సుమారు నాలుగు దశాబ్దాల పాటు ఆర్టీసీ కార్మికుల హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని, చిన్ననాటి నుంచి తుది శ్వాస విడిచేవరకు కమ్యూనిస్ట్ ఉద్యమాభివృద్ధికి నిరంతరం కృషి చేసిన నిస్వార్థ కమ్యూనిస్ట్ అని కొనియాడారు. వారు సిపిఎం పట్టణ కమిటి సభ్యులుగా, సిఐటియు జిల్లా కోశాధికారిగా, ఆర్టీసిలో సిఐటియు అనుబంధ యూనియన్ ఎస్‌డబ్ల్యుఎఫ్‌లో డిపో, రీజియన్, రా ష్ట్రస్థాయిలో వివిధ బాధ్యతలలో పనిచేశారని గుర్తు చేశారు. ఆయన మరణం కమ్యూనిస్ట్ ఉద్యమాలతో పాటు కార్మిక ఉద్యమాలకు కూడా తీరనిలోటన్నారు. ఆయన ఆశయసాధన కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వారికి నివాళులర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హ శం, పట్ట ణ కార్యదర్శి ఎండి.సలీం, జిల్లా కమిటి సభ్యులు దండంపల్లి సత్తయ్య, పుచ్చకాల నర్సిరెడ్డి, వెంకటరమణారెడ్డి, తిప్పర్తి మండలకార్యదర్శి మన్నెం భిక్షం తదితరులు పాల్గొన్నారు.

**పలువురి సంతాపం ..**

సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు వైఆర్‌కె.రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి పలువురు సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం తెలిపిన వారిలో సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు అనంత రామశర్మ, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, చినపాక లక్ష్మినారాయణ, రైతు సంఘం జిల్లా నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మహిళ జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ, ఎం.రాంబాబు, బత్తుల సుధాకర్, కందుల నరసింహాలు ఉన్నారు.

# ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఆత్మహత్య ఘటన



**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో నాలుగు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకుని వ్యక్తి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రలోని సాయినగర్ కాలనీలో చెర్వుగట్టుకు చెందిన రమేశ్ ఇంట్లో మృతుడు ఉట్కూరి నరేశ్ తన తల్లి ఇరువురు సోదరలు మొత్తం నలుగురు కిరాయికి ఉంటున్నారు. బోరు బండి పై పని చేస్తూ జీవనం సాగిస్తున్న నరేశ్ నాలుగు రోజుల క్రితం తల్లి తన ఇద్దరు సోదరులతో కలిసి వేరే ఊరికి వెళ్ళగా ఏ కారణం చేతనో తీవ్ర మనస్థాపానికి గురై గదిలో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో విషయాన్ని గమనించలేదు. ఇదిలా ఉండగా నరేశ్ కుటుంబ సభ్యులు ఊరి నుండి తిరిగి వచ్చిన తరువాత ఇంటిలోకి ప్రవేశించడానికి చూడగా మృతదేహం కుళ్ళిపోవడంతో దుర్వాసన రావడంతో తలుపులు బద్దలుగొట్టి చూడగా నరేష్ మృతి చెంది ఉన్నట్లు తెలుసుకున్నారు. స్థానికుల సహకారంతో పోలీసులకు సమాచారాన్ని అందజేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయనున్నట్లు పోలీసులు తెలిపి పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని నల్లగొండ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. దర్యాప్తు అనంతరం ఆత్మహత్యకు గల కారణాలు తెలియవసిఉన్నవి.

## వట్టిమర్తి వద్ద జాతీయ రహదారిపై వెలగని విద్యుద్దీపాలు



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

చిట్యాల మండలం వట్టిమర్తి స్టేజి వద్ద జాతీయ రహదారిపై జంక్షన్‌లోని డివైడర్ మధ్యలో జీఎంఆర్ గుత్తేదారు సంస్థ ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలు గత కొన్ని రోజులుగా వెలగక నిశీధిమయంగా మారింది. ఈ జాతీయ రహదారి ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. దీంతో రాత్రి సమయంలో ద్విచక్రవాహనదారులు, పాదచారులు రోడ్డు దాటే సమయంలో ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు క్రాస్ చేసేటప్పుడు వాహనదారులకు కనిపించకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. వెంటనే జీఎంఆర్ సంస్థ అధికారులు స్పందించి జంక్షన్ వద్ద డివైడర్ మధ్యలో ఉన్న లైట్లు వెలిగేలా చర్యలు తీసుకుని ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని యువజన సంఘాల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణతో పాటు పలువురు వాహనదారులు, గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసిన దైద రవీందర్



**నకిరేకల్, సెప్టెంబర్ 06 ప్రభాతవార్త :** విదేశి పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు వచ్చిన భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని బుధవారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ తెలిపారు. ఆయన వెంట బోళ్ళ వెంకట్‌రెడ్డి, సిరిగిరెడ్డి మల్లారెడ్డి, కందికంటి శిశుపాల్‌రెడ్డి, రెడ్డిపల్లి సాగర్, మాద లింగస్వామి, పున్నం రమేష్, కందాటి రమేష్‌రెడ్డి, యూసుఫ్, వేణు, నాగబాబు తదితరులు ఉన్నారు.

# దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత




**ఆలేరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**
నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్యుల సేవలు సౌకర్యాలపై సూపరిడెంట్ నిఖిలకు బీజేపీ సీనియర్ నాయకులు బందెల సుభాష్ బీజేవైఎం పట్టణ అధ్యక్షులు పేరపు ఆనంద్ దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి బెజ్జం సోమరాజులతో కలిసి ఆర్టిఐ సమాచార హక్కు చట్టం ద్వారా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి పేరు గొప్ప ఊరు దిబ్బ లాగా ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి తయారయిందని 30 పడకలుగా ఉన్న ఆసుపత్రి 15 పడకలకు కుదించడం ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు నర్సులు ఇతర సిబ్బంది ల్యాబ్ పరీక్షలు ఎక్స్‌రే లేకపోవడంతో అన్ని రకాల వైద్య సేవలు లేక ఇక్కడికి వచ్చిన ప్రజలకు పూర్తి వైద్యం అందకా జబ్బు చేసి వచ్చిన వారు నానా ఇబ్బందులు పడుతున్నారని ఇక్కడ వైద్యం అందక జనగామ భువనగిరి హైదరాబాద్ నగరాలకు తరలివెళ్తున్నారని సుదూర ప్రాంతాలకు వెళ్లాలన్న ఇక్కడి రోగులను తరలించాలన్న ఆసుపత్రిలోని అంబులెన్స్ సైతం డ్రైవర్ లేక నిరుపయోగంగా పక్కకు పెట్టారని ప్రజలకు వ్యక్తింతను లేక దాతలు ఏర్పాటు చేసిన అంబులెన్స్ లేదా ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 100 పడకలుగా ఆసుపత్రిని ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేయక తప్పదని హెచ్చరించారు




## చేనేత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రాజేష్

**ఆలేరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**



గత 5 నల్గొండ పట్టణంలో జరిగిన చేనేత కార్మిక సంఘం రాష్ట్ర రెండో మహాసభలో రాష్ట్ర చేనేత సంఘం అధ్యక్షులు వనంశాంతికుమార్ ఆలేరు పట్టణానికి చెందిన చెన్న రాజేష్‌ను తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మంగళవారం ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చేనేత కార్మికులు సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం నిర్వహించాలని వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం నిర్వహించాలని వారి సమస్యల సాధన కోసం కార్మికులను సంఘటితం చేసి ప్రభుత్వంపై పోరాటం నిర్వహించాలని అప్పుడే చేనేత కార్మికుల సమస్యలు తీరుతాయని అన్నారు. కావలసిన వస్తువుల దిగుమతులపై జీఎస్టీ రద్దు చేయాలని చేనేత కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేనేత బందు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# నేడు శ్రీకృష్ణామి వేడుకలను విజయవంతం చేయాలి

**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



మిర్యాలగూడ పట్టణ యాదవ సంఘం భవనంలో ఈనెల 7న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, సంఘం డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్యయాదవ్‌లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, నాగార్జునసాగర్, మిర్యాలగూడ ఎమ్మెల్యేలు నోముల భగత్‌కుమార్‌యాదవ్, నల్లమోతు భాస్కర్‌రావు, గొర్రెలు మేకల పెంపకందారుల సమాఖ్య రాష్ట్ర చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్, పిసిసి కార్యదర్శి పగిడి రామలింగయ్యయాదవ్, యువమోర్చా జాతీయ నాయకులు కొంపెల్లి శ్రీనివాస్‌యాదవ్, ఎల్వియాదవ్ తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంత యాదవులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జంగా లక్ష్మణ్‌యాదవ్, పట్టణ ప్రధానకార్యదర్శి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, యువజన సంఘం ప్రధానకార్యదర్శి గంగుల బిక్షంయాదవ్, బచ్చనబోయిన మహేష్‌యాదవ్, జొన్నలగడ్డ సాయియాదవ్, చిలకల మురళియాదవ్, బొల్లం చంద్రశేఖర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు సౌకర్యాలపై సమాచారం కోరిన బందెల సుభాష్

**ఆలేరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**



నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్యుల సేవలు సౌకర్యాలపై సూపరిడెంట్ నిఖిలకు బీజేపీ సీనియర్ నాయకులు బందెల సుభాష్ బీజేవైఎం పట్టణ అధ్యక్షులు పేరపు ఆనంద్ దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి బెజ్జం సోమరాజులతో కలిసి ఆర్టిఐ సమాచార హక్కు చట్టం ద్వారా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి పేరు గొప్ప ఊరు దిబ్బ లాగా ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి తయారయిందని 30 పడకలుగా ఉన్న ఆసుపత్రి 15 పడకలకు కుదించడం ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు నర్సులు ఇతర సిబ్బంది ల్యాబ్ పరీక్షలు ఎక్స్‌రే లేకపోవడంతో అన్ని రకాల వైద్య సేవలు లేక ఇక్కడికి వచ్చిన ప్రజలకు పూర్తి వైద్యం అందకా జబ్బు చేసి వచ్చిన వారు నానా ఇబ్బందులు పడుతున్నారని ఇక్కడ వైద్యం అందక జనగామ భువనగిరి హైదరాబాద్ నగరాలకు తరలివెళ్తున్నారని సుదూర ప్రాంతాలకు వెళ్లాలన్న ఇక్కడి రోగులను తరలించాలన్న ఆసుపత్రిలోని అంబులెన్స్ సైతం డ్రైవర్ లేక నిరుపయోగంగా పక్కకు పెట్టారని ప్రజలకు వ్యక్తింతను లేక దాతలు ఏర్పాటు చేసిన అంబులెన్స్ లేదా ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 100 పడకలుగా ఆసుపత్రిని ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేయక తప్పదని హెచ్చరించారు.

# సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**జాజిరెడ్డిగూడెం 06 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ బందెల లక్ష్మి శంకరయ్య, జిల్లా శ్రీరాములు, బందెల వెంకన్న, మచ్చ వెంకన్న, గోవర్ధన్, పెద్ద వెంకన్న, శివాజీ, లక్ష్మయ్య, శ్రీనులతో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మన్నె రేణుక లక్ష్మినర్సయ్య యాదవ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, జిల్లా నాయకులు రామలింగయ్య, సర్పంచ్ జ్యోతి రాణి, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకన్న, లింగరాజు, రాము, సాయిలు, శ్రీను, సైదులు, ఉప్పుల లింగరాజు, మహేష్, నజీర్, సాయి, రవి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ ఎమ్మెల్యేగా బరిలో ఉంటా

**మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**
రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజకవర్గం నుండి బిజెపి పార్టీ తరుపున తాను ఎమ్మెల్యే బరిలో ఉంటానని బిజెపి మైనార్టీ మోర్చా పట్టణ అధ్యక్షుడు షేక్ మైబూబాషా అన్నారు. బుధవారం స్థానికంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తాను 2019 నుండి బిజెపి పార్టీ క్రియాశీలకంగా పార్టీ కోసం పనిచేస్తున్నాన్నారు. ఎన్నో పార్టీ కార్యక్రమాల్లో ముఖ్యంగా కరోనా సమయంలో లారీ డ్రైవర్లు, హైవేపై వెళ్తున్న వారికి వంద రోజుల భోజనం అందించడం జరిగిందన్నారు. బిజెపి పార్టీ బలోపేతంలో తాను చేసిన కృషిని గుర్తించి అధిష్ఠానం తనకు మిర్యాలగూడ ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు తాము రాష్ట్ర కార్యాలయంలో అధి నాయకత్వానికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

## కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన మోటకొండూర్ కాంగ్రెస్ నాయకులు

**మోటకొండూర్ ప్రభాతవార్త:**



మోటకొండూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భువనగిరి పార్లమెంట్ సభ్యులు, మాజీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో మోటకొండూర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుగ్గ శ్రీనివాస్, మోటకొండూరు పట్టణ నాయకులు అనంతుల నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోటకొండూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అంశాలపై చర్చించడం జరిగింది. దీనిపై వెంకటరెడ్డి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

## ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభించిన సర్పంచ్

**మోత్కూరు ప్రభాతవార్త:**



మండలంలోని పొడిచేడు గ్రామంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ గ్రౌండింగ్ పర్పస్‌లో భాగంగా గందె రజినికి 3.6లోల యూనిట్ కారం గిర్ని, పిండి గిర్నిని ఏపిఎం వెంకటేశ్వర్‌తో కలిసి సర్పంచ్ పేలపూడి మధు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళా సంఘాలు బ్యాంకు నుండి తీసుకునే రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివోఏలు బండ రామ నరసయ్య, జిట్ట మంజుల, బోయపల్లి సైదులు, ఒర్సు నాగులు, జిట్ట పాపమ్మ, తొంట ఐలమ్మ, కోక సవిత, కాసర్ల పర్వతమ్మ, మురారి శెట్టి సత్తమ్మ, కొమ్ము మంజుల, ఎర్ర ఈరమ్మ, చిందాల జయమ్మ, వల్లందాసు లాస్య, దెండె రామ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలి



సూర్యాపేట రూరల్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

ఈ నెల 10 నుండి 17 వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్స వాలను జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకటనరసింహారెడ్డి భవన్‌లో జరిగిన సీపీఎం పార్టీ త్రీ టౌన్, సూర్యాపేట రూరల్ కమిటీల ఉమ్మడి సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. నాడు తెలంగాణ ప్రాంతంలో భూస్వాములకు, దొరలు, రజాకార్లకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు వీరోచితంగా పోరాటం చేశారన్నారు. కమ్యూనిస్టుల పోరాటం ఫలితంగా 10 లక్షల ఎకరాల భూమిని పంచి 4 వేల గ్రామాలను వెట్టిచాకిరీ నుండి విముక్తి కల్పించిన చరిత్ర కమ్యూనిస్టులదేనన్నారు. నాటి పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తూ హిందూ ముస్లింల పోరాటంగా చిత్రీకరిస్తుందని ఆరోపించారు. నాడు కమ్యూనిస్టులు చేసిన పోరాటం ఫలితంగా తెలంగాణ ప్రాంతంలో ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్నారన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసర వస్తువుల ధరలు నింగినంటుతున్నాయన్నారు. ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్యపై సెప్టెంబర్ 10 వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు నాగిరెడ్డి శేఖర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నాయకులు మేకనబోయిన శేఖర్, చెరుకు సత్యం, పందిరి సత్యనారాయణరెడ్డి, నారాయణ, వీరారెడ్డి, గంటపంగ చంద్రయ్య, చెట్ల ంకి యాదగిరి, బోళ్ల నాగేందర్‌రెడ్డి, ఉయ్యాల పారిజాత, నల్లమేకల అంజయ్య, రెడ్డి మోహన్‌రెడ్డి, మానిక ఎల్లయ్య, కామళ్ల లింగయ్య, నెమ్మాది లాజర్, గుండాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# యాదవులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన బిఆర్ఎస్



ప్రభాతవార్త, సూర్యాపేట

యాదవులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఘనత బిఆర్ఎస్‌కు దకు ్కతుందని, యాదవులను పట్టించుకోని కాంగ్రెస్ పార్టీకి ఎని ్నకల్లో తగిన గుణపాఠం చెబుతామని అఖిల భారత యాదవ మహాసభ నాయకులు అన్నారు. సూర్యాపేట మంత్రి క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సిట్టింగ్ యాదవ్ శాసనసభ్యులకు తిరిగి పోటీ చేసే అవకాశం కల్పించినందుకు గాను మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని అఖిల భారత యాదవ మహాసభ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో 12 అసెంబ్లీ సీట్లను గెలిపించి ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి జగదీష్‌రెడ్డికి బహుమతిగా ఇస్తామన్నారు. యాదవ వ్యతిరేకి అయిన కాంగ్రెస్ పార్టీని ఓడిస్తామన్నారు. యాదవులకు గొర్రెలు పంపిణీ చేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. 2018 ఎన్నికల్లో ఐదు అసెంబ్లీ సీట్లు, రాజ్యసభ సీటు, ఎమ్మెల్సీ ఇవ్వడం బిఆర్ఎస్ పార్టీకి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు యాదవుల పట్ల ఉన్న ప్రేమకు నిదర్శనమన్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి ప్రోత్సాహంతో జిల్లాలో యాదవులకు రాజకీయ పదవుల్లో తగిన ప్రాధాన్యత కల్పించారన్నారు. యాదవ పక్షపాతి జగదీష్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, అఖిల భారత యాదవ మహాసభ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఏడుకొండలు యాదవ్, రాష్ట్ర నాయకులు సుధాకర్, బాలరాజు, రాజారాం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తపాలా శాఖ ద్వారా తక్కువ ఖర్చుతో విదేశాలకు పార్శిల్ సర్వీస్ ప్రారంభం

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

సూర్యాపేట ప్రధాన తపాలా కార్యాలయంలో జూలై 1 నుండి డాక్‌ఘర్ నిర్యత్ కేంద్ర సర్వీస్ ద్వారా తక్కువ ఖర్చుతో విదేశాలకు సులభంగా పార్శిల్ పంపే సర్వీస్ ప్రారంభించబడిందని హుజూర్‌నగర్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ సందీప్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో బ్రాంచ్ పోస్టాఫీస్‌ను తనిఖీ చేసి మాట్లాడారు. ఈ సర్వీస్‌ను వినియోగదారులు తమ జీఎస్టీ నెంబర్, పాన్‌కార్డుతో దిగుమతి కోడ్( ఇంపోర్టెడ్, ఎక్స్‌పోర్టెడ్ కోడ్) రిజిస్ట్రేషన అయిన పిదప తమ కరెంట్ అకౌంట్ బ్యాంకు ఖాతాతో అనుసంధానమైన ఆథరైజ్డ్ డీలర్ కోడ్ తీసుకుని సంబంధించిన తపాలా కార్యాలయాల్లో డిఎన్‌కె వెబ్ పోర్టల్ ద్వారా ఇంటి వద్ద నుండే విదేశాలకు పంపు పారి ్శల్ బుక్ చేసిన పిదప తపాలా శాఖ బట్వాడా సిబ్బంది ఇంటి వద్దకు వచ్చి కలెక్టు చేసుకుంటారన్నారు. ఈ సేవలు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. ప్రధాన తపాలా కార్యాలయంలో విదేశాల పార్శిల్ సర్వీస్ కరపత్రాలు, బ్యానర్ జారీ చేశారని, ఈ సదవకాశాన్ని హుజూర్‌నగర్ పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిపిఎంలు తిరుపయ్య, శ్రీయంకా, రా ంబాబు, ఎంబిపిలు పుల్లయ్య, కవి శ్రీలేఖ, భాష తదితరులు పాల్గొన్నారు.



# తుంగతుర్తి, మోత్కూరులను రెవెన్యూ డివిన్‌గా ఏర్పాటు చేయాలి

తుంగతుర్తి 06 ప్రభాతవార్త

ప్రజల సౌకర్యార్థం కోసం తుంగతుర్తి, మోత్కూర్‌లను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈ రెండు మండలాలను డివిజన్‌గా ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. నూతనకల్, మద్దిరాల, అర్వపల్లి, నాగారం, తిరుమలగిరి, తుంగతుర్తి ఈ 6 మండలాలను కలిపి తుంగతుర్తి రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడంతో పాటు మోత్కూరు, అడ్డగూడూరు, గుండాల, ఆత్మకూర్(ఎం) మండలాలను కలుపుతూ మోత్కూరు రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ రెండింటిని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడం వల్ల రెండు ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని నూతన కార్యాలయాల ఏర్పాటుతో ప్రజలకు దూర భారం తగ్గుతుందని అన్నారు. వెనకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉంటుందని ఈ రెండు రెవెన్యూ డివిజన్‌ల కోసం భారతీయ జనతా పార్టీ ఉద్యమిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాజుల మహేందర్, ఉపాధ్యక్షులు నరేష్, మధు, నాగరాజు, లక్ష్మణ్, శ్రీకాంత్, ప్రశాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని ధర్నా, రాస్తారోకో

నూతనకల్ 06 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో గత నెల 27వ తారీకున భూ తగాదాలో లింగాల వెంకటయ్య లింగాల అంజయ్య ఇద్దరు అన్నదమ్ముల కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణలో 18 మందికి తీవ్ర గాయాలు కాగా వారిని సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. వారిలో లింగాల ఉప్పలయ్యకు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాదులోని ప్రైవేట్ హాస్పటల్‌కు తరలించారు. ఉప్పలయ్య చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులు బంధువులు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ముందు నిందితులను వెంటనే అరెస్టు చేసి మృతుని కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ధర్నా రాస్తారోకో నిర్వహించారు. విషయం తెలుసుకున్న తుంగతుర్తి సిఐ బ్రహ్మమురారి సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇవ్వడంతో బాధిత కుటుంబీకులు ధర్నా విరమించారు. గ్రామంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

## సూర్యాపేట వార్త

# ప్రధానోపాధ్యాయురాలి మృతి పట్ల సంతాపం

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న జలగం కవిత విధులలో భాగంగా బుధవారం ది ్వచక్ర వాహనంపై పాఠశాలకు వస్తుండగా సూర్యాపేట పట్టణంలోని కొత్త మార్కెట్ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆమె మృతి పట్ల మండల విద్యాశాఖ అధికారి నకిరేకంటి రవి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయురాలు కవిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర భాదాకరమన్నారు. సంతాపం తెలిపిన వారిలో అనంతారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనుములపురి శ్రీనయ్య, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# వెంకయ్య లేని లోటు సీపీఎం పార్టీకి తీరని లోటు

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

ములుగూరి వెంకయ్య లేని లోటు సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని తంగెళ్లగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ ములుగూరి వెంకయ్య దశదిన కర్మలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండి ఎర్ర జెండా బట్టి పేదల పక్షాన అనేకమైన పోరాటాలు నిర్వహించినటువంటి వ్యక్తి ములుగూరి వెంకయ్య అన్నారు. ఆయన గ్రామంలో వార్డు సభ్యుడిగా ప్రజలకు అనేకమైన సేవలు చేశారు. దున్నేవానికి భూమి కావాలని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని పేదలకు పక్కా ఇళ్లు కావాలని ఎర్రజెండా పక్షాన అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ఎర్రజెండా పక్షాన ప్రజా పోరాటాలు నిర్వహించినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, గుర్రం గోపాల్‌రెడ్డి, ములుగూరు సోమయ్య, శంకర్, నాగరాజు, లింగయ్య, కొండమీది రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

నూతనకల్ 06 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు గోపికలు శ్రీకృష్ణుని వేషధారణలు ధరించి నృత్యాలు, కోలాటాలు, విచిత్ర వేషధారణలు వేసి చూపరులను అలరించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ప్రధాన ఉపాధ్యాయులు మారగాని వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు భారతీయ సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించేందుకు వారి మనో ఉల్లాసానికి ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం చేయడంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు యాదగిరి, రాజేశ్వరి, రామన్న, రమేష్, సాయిరాం, యశ్వంత్, వీరన్న, రాము, శ్రీలత, మౌనిక, రాజేశ్వరి, అనూష, శృతి, సునిత, శ్రేయ, జ్యోత్స్న, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మేరీ మాటీ మేరా దేశ్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త ::**

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ ఢిల్లీలో చేపడుతున్న స్వాతంత్ర్య ఆర్మీ జవాన్లకు, అమరవీరులకు స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేస్తూ ఆర్మీ వీరుల స్మృతి వనం, అమృతవాటిక నిర్మాణం కోసం భూధాన్‌పోచంపల్లి మున్సిపల్ పట్టణ శాఖ చేపట్టిన మేరి మాటి - మేరా దేశ్ కార్యక్రమంలో దేశ ప్రజలందరూ బాగస్వాములై విజయవంతం చేయాలని బిజేపీ చేనేత కన్వీనర్ యెన్నం శివకుమార్, బిజేపీ యాదాద్రి జిల్లా కన్వీనర్ చిక్క కృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇంటి ఇంటికి మట్టిని సేకరించడం జరిగింది. పోచంపల్లి మున్సిపల్ పట్టణ అధ్యక్షులు దోర్నాల సత్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ .. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం నుండి ఉద్దేశ్యంతో దేశంలో ప్రతి



గ్రామం, ప్రతి ఇల్లు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలనుకోవడం గొప్ప నిర్ణయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏల శ్రీనివాస్, ప్రభాకర్, అంబదస్, గ్యనేశ్వర్, సుశీల, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు దరఖాస్తుల స్వీకరణ

**మోటకొండూర్ ప్రభాతవార్త:**

తెలంగాణ దళితబంధు పథకం అనేది దళితుల సాధికారత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పథకం అర్హులైన దళితులకు ఈ పథకంలో భాగంగా కుటుంబానికి రూ.10లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేయబడుతుంది. తమ అభివృద్ధిని తామే నిర్వహించుకునే దిశగా చైతన్యమై, ఉత్పతిలో భాగస్వాములైన నాడే దళితుల సాధికారతకు నిజమైన అర్థం లభిస్తుందన్న ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈ పథకానికి రూపకల్పన చేసింది. పరిశ్రమలను, ఉపాధిని, వ్యాపారాన్ని ఎంచుకుని దళిత సమాజం వ్యాపార వర్గంగా అభివృద్ధి చెందడం కోసం ఈ పథకం ఉపయోగపడుతుంది. అందులో భాగంగా మండల పరిధిలోని వట్టూరు గ్రామంలో బుధవారం దళితబంధు దరఖాస్తులను స్వీకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, ఎస్సీ కార్పొరేషన్



సూపరిండెంట్ శ్రవణ్‌కుమార్, సర్పంచ్ సూదగాని, సత్తమ్మ, ఎంపీటీసీ నెమ్మాని, స్వప్న, సుధగాని రాందాస్, భైరోజు వెంకటాచారి, సునీల్ కుమార్‌రెడ్డి, ఎంపీఓ కిషన్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రామప్రజలు, ప్రముఖులు, దళితబంధు దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అండగా టియూడబ్ల్యూజేహెచ్ 143

**భువనగిరి ప్రభాతవార్త:**

ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ నాయకత్వంలో టీయూడబ్ల్యూజే(హెచ్143) జర్నలిస్టులకు అండగా నిలిచి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదని జిల్లా అధ్యక్షుడు జూకంటి అనిల్, ప్రధాన కార్యదర్శి దుడుక రామకృష్ణ అన్నారు. బుధవారం టియుడబ్ల్యూజే(హెచ్143) జిల్లా అధ్యక్షుడు జూకంటి అనిల్, ప్రధాన కార్యదర్శి దుడుక రామకృష్ణ, యూనియన్ సీనియర్ నాయకులు సొల్లేటి గోవర్ధన చారి సమక్షంలో భువనగిరి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రానున్న రోజుల్లో ప్రతి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ సహాకారంతో జిల్లాలో యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా భువనగిరి కమిటీ గౌరవ అధ్యక్షులుగా చిన్న బత్తిని మత్యాస్, అధ్యక్షులుగా కురిమిండ్ల రాజు, ప్రధాన కార్యదర్శిగా బోయిని మల్లేశం, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులుగా బండారు స్వామిలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు ఉపాధ్యక్షులుగా బానోతు చక్ర, పి.బలరాంరెడ్డి, పి.బాలరాజు, ఎండి.ఇస్తీయక్, సహాయ కార్యదర్శి సురుపంగ కుమార్, బి.సిరిల్ బాబు,



ప్రచార కార్యదర్శి సిద్ధుల శివ, మండల కార్యవర్గ సభ్యులు ఆర్.నవీన్, పి.రమేష్, నరసింహ, ఎస్.శ్రీశైలం, మహేష్, గడ్డం సత్యనారాయణ, రేపాక సురేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఎండి.ఇంతీయజ్, బొడిగే దిలీప్ గౌడ్‌లను జిల్లా కమిటీలోకి తీసుకుంటున్నట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జూకంటి అనిల్, దుడక రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు ఎండి.ఖాజా, కేతావత్ తిరుపతి నాయక్, ఎండి.హమీద్ పాషా, బూడిద శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వభారతి గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల విశ్వ భారతి గ్లోబల్ స్కూల్‌లో బుధవారం శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ వేష ధారణలతో అందరినీ అలరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెన్స్ దశరథ గౌడ్, ప్రిన్సిపాల్ రాజు గౌడ్, ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, బాలకృష్ణ, తునికి సంతోషి, ఇమ్మడి రాధా, రాజేశ్వరి, లావణ్య, శైలజ, ఆయాలు శాంతి, మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.


# వెనుకబడిన కుల వృత్తులకు పునరుజ్జీవనం

**మోత్కూరు ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతూ ప్రవేశపెట్టిన బీసీ బంధు పథకాన్ని బుధవారం తిరుమలగిరి పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మండలంలోని, మున్సిపాలిటీలోని వెనుకబడిన కులాలు, కుల వృత్తులకు సంబంధించిన 30 మంది లబ్ధిదారులకు తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ ఒక్కొకరికి రూ.1,00,000 చెక్కులు పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, టౌన్ పార్టీ అధ్యక్షులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, మాజీ మార్కెట్ చైర్మన్ కొనతం యాకుబ్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ తీపిరెడ్డి మెగా రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కొండ సోమలు, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు రాంపాక నాగయ్య, కౌన్సిలర్ పరుగుల వెంకన్న, వివిధ గ్రామశాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త



# లిటిల్ ఫ్లవర్స్ పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :**



లిటిల్ ఫ్లవర్స్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు చాలా అంగ రంగ వైభవంగా బుధవారం జరిగాయి. చిన్ని చిన్ని పిల్లలందరూ ఎంతో అందంగా కృష్ణుడు, గోపికల వేషధారణలో ముస్తాబై అందరిని ఆకట్టుకున్నారు. తరువాత చిన్న కృష్ణుల ఉట్ల కార్యక్రమంలో కృష్ణులు పోటాపోటీగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పాఠశాల కరస్పాండెంట్ చెరుకు లింగస్వామి, ఉపాధ్యాయ బృందం కళావతి, ధనలక్ష్మి, అర్చన, వరలక్ష్మి, పవిత్ర, ఉమ, అర్పిత, శృతి, సంధ్యారాణి, కుసుమాంజలి, భాగ్యలత, వెన్నెల, స్పందన, వై.ధనలక్ష్మి, భాను చంద్రిక, సౌజన్య, కీర్తన, సోని, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పెన్షన్ సర్టిఫికెట్‌లను అందజేసిన సర్పంచ్

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగడి సునీత మహేందర్‌రెడ్డి సహాకారంతో దివ్యాంగుల పెన్షన్ సర్టిఫికెట్లను సర్పంచ్ కల్లూరి ప్రభాకర్‌రెడ్డి బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం ఉపసర్పంచ్ చంద్రయ్య, బిఆర్ఎస్ కార్యకర్తలు కొడపాక శేఖర్, పల్లెపాటి కర్ణాకర్, నారా నాగరాజు, పల్లెపాటి అనిల్‌కుమార్, గ్రామ సిబ్బంది, సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

# రిలే నిరాహార దీక్షకు గూడూరు నారాయణరెడ్డి సంఘీభావం

**వలిగొండ ప్రభాతవార్త:**



తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద చేస్తున్న రిలే నిరాహార దీక్షకు బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి మద్దతుగా దీక్షలో పాల్గొని మాట్లాడుతూ.. గత పదిహేను సంవత్సరాలుగా దాదాపు 21 వేల మంది సేవలందిస్తున్నారని, వారికి ఇప్పటి వరకు రెగ్యులరైజ్ చెయ్యకపోవడం బాధాకరమని అన్నారు. అంతేకాకుండా సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, వారికి కనీస వేతన స్కేల్‌ని చెయ్యాలని, ప్రతి ఉద్యోగికి జీవిత బీమా పది లక్షలు, ఆరోగ్య బీమా ఐదు లక్షలు కల్పించాలని, విద్యాశాఖ నియామకాల్లో వేయిటేజ్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ నిరుద్యోగుల సమస్య పరిష్కారానికి ఉద్యోగ ప్రకటన చేస్తున్నట్లు చెప్పి మోసం చేశారని, మీరు చేస్తున్న దీక్ష న్యాయమైనదేనని, మీ హక్కులను సాధించే వరకు దీక్షను సాగించాలని సూచించారు.

# వెంకటరామాపురం గ్రామాన్ని రూ.2 కోట్ల 60లక్షల నిధులతో అభివృద్ధి చేసాం

## ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

మేళ్ళచెరువు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని వెంకటరామాపురం గ్రామంలో బుధవారం నూతన గ్రామ పంచాయితీ కార్యాలయ భవనమును హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే శానంపూడి మాట్లాడుతూ సుమారు 190 కుటుంబాలు ఉన్న వెంకటరామాపురం గ్రామాన్ని గ్రామపంచాయితీ చేశామని, గ్రామ పంచాయితీకి నూతన కార్యాలయ భవనం నిర్మాణం చేయించామని, రూ.2 కోట్ల 60లక్షల ని ధులతో గొప్పగా గ్రామాన్ని అభివృద్ధి చేశామని హర్షధ్వానాల మద్య అన్నారు. రూ.కోటి నిధులతో వెంకటరామాపురం నుండి మర్రిచెట్టు, హుజూర్‌నగర్‌రోడ్డు, చౌటపల్లి క్రాసింగ్ వరకు మేళ్ళచెరువు రోడ్డు పనులు చేయించామని, గ్రామ పురవీధుల్లో రూ.35 లక్షలతో సిమెంట్ రోడ్లు వేయించామని, రూ.23 లక్షలతో డ్రైనేజీ మురికి కాలువల నిర్మాణం చేయించామని, రూ.50 లక్షలతో రెండు వాటర్ ట్యాంకులు నిర్మాణం చేయించామని, రూ.15లక్షలతో వైకుంఠదామం నిర్మాణం చేయించామని, రూ.5 లక్షలతో కబరస్తాన్ ప్రహరీగోడ నిర్మాణం చేయించామని, రూ.20 లక్షలతో గ్రామపంచాయితీ భవనం నిర్మాణ ం చేయించామని, రూ.7 లక్షలతో అంగన్‌వాడీ భవన నిర్మాణం చేయించామని, రూ.5 లక్షలతో సెగ్రిగేషన్ షెడ్లు, వీధిదీపాలు ఇంకా వివిధ అభివృద్ధి కా ర్యక్రమాలు



చేయించామని వివరించారు. చిన్న గ్రామాన్ని గొప్పగా అభివృద్ధి చేసిన ఎమె ్మలే ్య శానంపూడిని ఘనంగా సత్కరించారు. ఈ కార ్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు బేత కల్పన వీరనాగిరెడ్డి, పందిళ్లపల్లి శంకరరెడ్డి, కొట్టె పద్మసైదేశ్వరరావు, శాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, షేక్ ఇమ్రాన్, పార్వతి కొండా నాయక్, అధికారులు ఆకాశపు పవన్‌కుమార్, ఇర్ల నారాయణరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, జ్యోతి, రంగరాజు, శైలజ, షేక్ కరీం, సైదాబి, జాన్ సు భానీ, బేత పున్నమ్మ, వెంకటరెడ్డి, లక్ష్మమ ్మ, కందుల సంధ్య, కలసాని లక్ష్మి, చినపంగు రాములమ్మతోపాటు గ్రామ ప్రజలంతా పాల్గొన్నారు.

# గ్రంధాలయ అభివృద్ధికి రూ.49 వేలు మై హోం విరాళం

మేళ్ళచెరువు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ ప్రాంగణంలో బుధవారం మేళ్ళచెరువు గ్రంధాలయ అభివృద్ధికి రూ.49వేల 500ల చెక్కును గ్రంధాలయచైర్మన్‌కు అందజేశారు. ఈ కార ్య క్రమంలో పరిశ్రమ అధికారులు డాక్టర్ నాగేశ్వరరావు, జగన్నాధరావు, శ్రీనివాసరావు, సిద్ధం వెంకటరత్నం, అవ్వారు రాజు, బుస్సా సైదులు, శ్రీధరరెడ్డి, చౌదరి, ఓబుల్‌రెడి ్డ, శ్రీనివాసాచారి, నాగిరెడ్డి, రవితోపాటు పలువురు పరిశ్రమ అధికారులు, గ్రంధాలయ అబివృద్ధి కమిటి సభ్యులు పాల్గొన్నారు.వేపలమాదారం పాఠశాలకు రూ.60 వేలు మై హోం విరాళం ..స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ ప్రాంగణంలో వేపలమాదారం గ్రామంలో గల ఉన్నత పాఠశాల విద్యావలంటీర్ల వేతనములకు రూ.60 వేల విరాళం చెక్కును మై హోం అధికారులు గ్రామ సర్పంచ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ అధికారులు డాక్టర్



నాగేశ్వరరావు, జగన్నాధరావు, శ్రీనివాసరావు, సిద్ధం వెంకటరత్నం, సర ్పంచ్ సునిత బాలరాజు, ప్రదానోపాధ్యాయులు శ్రీనివాసరావుతోపాటు పలువురు పాల్గొన్నారు.

# అవగాహనతోనే వ్యాధులు దూరం

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

అవగాహనతోనే వ్యాధులకు దూరంగా ఉండవచ్చని కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ సాహితి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లో దో మల నిర్మూలన చర్యలను హుజూర్‌నగర్ మున్సి పల్ కమీషనర్ వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవగాహనతోనే వ్యాధులకు దూరంగా ఉండవచ ్చని, పరిసరాల పారిశుద్ధ్యం, ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా చూసుకోవడం ద్వారా ప్రజలు మెరుగైన ఆరోగ్యం పొందవచ్చన్నారు. ఇంటి చుట్టు పక్కల నీరు నిల్వ ఉన్న ఎడల దోమల వ్యాప్తి జరిగి మలేరియా, డెంగ్యు, బోదకాలు, మెదడువాపు వంటి వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. ఇంటి చుట్టు పక ్కల కుండలు, టైర్లు, జాడీలు, డిస్పోజల్ గ్లాసులు లేకుండా చూడాలని, వారానికి ఒకరోజు డ్రైడే పాటించి నీటి తొట్టు, డ్రమ్ములు, ఓవర్‌హెడ్ ట్యాంకులు కడిగి ఆరబెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ పద్మ,



పిహెచ్‌ఎన్ నూర ్జహాన్‌బేగం, ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ, మాదవి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

వాసవి క్లబ్ వ్యవస్థాపకుడు కెసి.గుప్త జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్స వాలలో భాగంగా 6వ రోజు బుధవారం వాసవి వనితాక్లబ్‌ల ఆద్వర్యంలో స్థానిక పినాకిల్ స్కూల్‌లో కృష్ణాష్ట మి వేడుకలను అత్యంత భకి ్త శ్రద్దలతో జరుపుకున్నారు. అనంతరం గోపూజ చేశారు. చిన్నారులు గోపిక వేషధారణలతో ఆకట్టుకున్నారు. అత్యంత ఉత్సా హంగా సంప్రదాయ సిద్దంగా ఉట్టి కొట్టారు. ఈ కార్యక్రమంలో వాసవి వనితాక్లబ్‌ల అద్యక్షులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పొలిశెట్టి సంధ్య, గజ్జల కోటేశ్వరరావు, మాజీ అధ్యక్షులు కందికొండ శ్రీనివాసరావు, ఊటుకూరి నటరాజ్,పొలిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రూ.12.23 కోట్లు రైతుబంధు జమ

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

రైతుబంధు పథకం ద్వారా 2023-24 సంవత్స రానికి నేరేడుచర్ల మండలంలోని రైతులకు రూ.12.23 కోట్లు రైతుల బ్యాంక్ ఖాతాలో జమ అయినట్లుఇంఛార్ ్జ మండల వ్యవసాయాధికారి ప్రియతమ్‌కుమార్ తెలిపారు. మండలంలో 12,082 మంది రైతులకు గాను ఇప్పటి వరకు వానాకాలం పంట పెట్టుబడి సాయం కింద 11,482 మంది రైతులకు చెందిన బ్యాంక్ ఖాతాలలో రూ.12.23 కోట్లు రైతు పెట్టు బడి సాయం కింద రాష్ట్ర ప్రభుత ్వం జమ చేసినట్లు తెలిపారు. అర్హులైన మిగిలిన రైతులకు కూడా త్వరలోనే పడతాయని తెలిపారు. మండలంలో వివిధ కారణాలతో మృతిచెందిన 10 మంది రైతులకు రైతుబీమా పథకం ద్వారా ఒక్కొక ్కరికి రూ.5 లక్షల చొప్పున రూ.50లక్షలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయగా వారి కుటుంబానికి అందజేసినట్లు తెలిపారు.




# వెనకబడిన కులవృత్తులకు పునర్జీవనం

నాగారం 06 ప్రభాతవార్త



కులవృత్తులకు చేయూతనిస్తూ రూ.1 లక్ష అందిస్తూ కుల వృత్తులపై ఆధారపడిన వారి జీవితాల్లో వెలుగు నింపుతున్నామని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో బుధవారం బిసి బంధు డిడిలను 300 మందికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిలకు చేయూత నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిఎం కెసిఆర్ బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతుందని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని మండలాల గ్రామాల్లో వెనకబడిన కుల వృత్తులకు సంబంధించిన 300 మంది లబ్దిదారులను ఎంపిక చేసి ఒక్కొక్కరికి రూ.1,00,000 చొప్పున డిడిలు పంపిణీ చేశామన్నారు. దళిత బంధుకు ఎంపికైన వారు ఎవరు కూడా మధ్యవర్తులకు డబ్బులు ఇవ్వకూడదని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు బందు సమితి జిల్లా కో ఆర్డినేటర్ రజాక్, పిడి కిరణ్‌కుమార్, ఎంపిపి స్నేహలత, మున్సి పల్ వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి, ఎంపిపిలు, జడ్పిటిసిలు, పిఏసిఎస్ చైర్మెన్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కౌన్సి లర్లు, రైతు బందు సమితి సభ్యులు, మార్కెట్ డైరెక్టర్లు, మండల పార్టీ అధ్యక్షులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి కార్పోరేషన్ చెక్కుల పంపిణీ

అడ్డగూడూరు 06 ప్రభాతవార్త



కుల వృత్తిదారులకు ఆర్ధికంగా చేయూతనివ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం బిసి కార్పోరేషన్ నుండి వంద శాతం సబ్సి డీతో అందిస్తున్న రూ.లక్ష సాయం పథకం ద్వారా అడ్డగూడూరు మండలానికి మంజూరైన 25 మంది లబ్దిదారులకు బుధవారం చెక్కులను ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ తిరుమలగిరిలోని ఆయన కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అంజయ్య, జడ్పిటిసి జ్యోతి అయోధ్య, సహకార బ్యాంక్ చైర్మెన్ వెంకటేశ్వర్లు, ప్రభాకర్‌రెడ్డి, నాయకులు మహేంద్రనాథ్, భాస్కర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, అధ్యక్ష కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 8న నేరేడుచర్ల మండల సర్వసభ్య సమావేశం

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 8న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ శంకరయ్య బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఎంపిపి లకుమళ్ల జ్యోతి అధ్యక్షతన ఉదయం 11 గంటలకు నిర్వహించే సమావేశానికి మండలంలోని వివిధ శాఖల అధికారులు, సర ్పంచ్, ఎంపిటిసిలు తప ్పనిసరిగా హాజరు కావాలని కోరారు. అధికారులు వారి శాఖల పూర్తి ప్రగతి నివేదికతో నిర్ణీత సమయానికి రావాలని తెలిపారు.

## బిటీ రోడ్డు మంజూరు చేయడం పట్ల కెసిఆర్, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

*తుంగతుర్తి 06 ప్రభాతవార్త*

మండల పరిధిలోని పలుకుబోడు తండా మరియు గుట్టల ఆవాసాల గ్రామాలకు స్థానిక శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ 1.5 కిలోమీటర్లకు ఒక కోటి 35 లక్షల రూపాయల బిటీ రోడ్డు మంజూరు చేయడం పట్ల ఆయా ఆవాసాల గ్రామాల ప్రజలు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కెసిఆర్, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు రోడ్డు సౌకర్యం లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులకు గురయ్యామని తెలిపారు. తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగానే స్పందించి బిటీ రోడ్డు ఏర్పాటు చేస్తామని చెప్పడంతో పాటు నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వెలుగుపల్లి సర్పంచ్ మామిడి వెంకన్న, సింగారం తండా సర్పంచ్ పద్మ శంకర్ నాయక్, ఎంపిటిసి కవిత కుమార్, ఉప సర్పంచ్ పరమేష్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాములు, ఎస్ఎంసి చైర్మెన్లు వీరయ్య, జలందర్, సోమయ్య, యాకయ్య,



రమేష్, జైపాల్, నాగయ్య, మల్లయ్య, ఎల్లయ్య, దామోదర్, శ్రీను, రవిందర్, శివ, మల్లయ్య, యాదగిరి, సంతోష్, గట్టయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం

*జాజిరెడ్డిగూడెం 06 ప్రభాతవార్త*

మండల పరిధిలోని కాసర్లపహాడ్ నుండి తూర్పు తండా, కొమ్మాల నుండి గన్నె నాయక్ తండాకు బిటీ రోడ్డు నిర్మాణానికి సిఎం కెసిఆర్ నిధులు మంజూరు చేయడం పట్ల బిఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అర్వపల్లిలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులు కెటిఆర్, గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మన్నె రేణుక లక్ష్మినర్సయ్య యాదవ్, జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు



మొరిశెట్టి ఉపేందర్, రామలింగయ్య, గంగయ్య, బైరబోయిన రామలింగయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామశాఖ అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యం : ఎమ్మెల్యే

*జాజిరెడ్డిగూడెం 06 ప్రభాతవార్త*

అన్ని వర్గాల సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. బుధవారం తిరుమలగిరి పట్టణంలోని తుంగతుర్తి నియోజకవర్గంలోని మండలాలు, గ్రామాల వెనకబడిన కులాల 300 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున బిసి బంధు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనకబడిన కుల వృత్తులకు పునర్జీవనం, కుల వృత్తులపై ఆధారపడే వారికి చేయూతగా లక్ష రూపాయల బిసి బంధు అందిస్తురన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కెసిఆర్ బడుగు, బలహీన వర్గాల జీవితాలలో వెలుగులు నింపడానికి బిసి బందు పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బందు సమితి జిల్లా కోఆర్డినేటర్ రజాక్, పిడి కిరణ్‌కుమార్, ఎంపిపి మన్నె రేణుక లక్ష్మినర్సయ్య యాదవ్, జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్, పిఏసిఎస్ చైర్మెన్ కుంట్ల



సురేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, జిల్లా నాయకులు ఉపేందర్, రామలింగయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి ప్రభుత్వానికి మధ్య వారదులు జర్నలిస్టులు

*తుంగతుర్తి 06 ప్రభాతవార్త*

సమాజానికి ప్రభుత్వానికి మధ్య వారదులుగా ఉండి ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు జర్నలిస్టులు చేస్తున్న కృషి అమోఘమని వాసవి వనితా క్లబ్ అధ్యక్షులు బండారు వీణ వినయ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విశ్రాంతి ఉద్యోగుల భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జర్నలిస్టులను ఘనంగా సన్మానించి మాట్లాడారు. వాసవి వనితా క్లబ్ అధ్యక్షులు కెసి గుప్తా జయంతి వారోత్సవాల్లో భాగంగా జర్నలిస్టు డే పురస్కరించుకొని ప్రతి ఒక్కరిని సన్మానించినట్లు తెలిపారు. సమాజంలో పేదలకు సేవ చేయడంలో వాసవి వనితా క్లబ్‌లు ఎల్లప్పుడు ముందు ఉంటాయని పేర్కొన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను వెలికితీసి ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేటట్లు చేయడంలో జర్నలిస్టుల పాత్ర ముఖ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు ఒరుగంటి సత్యనారాయణ, బండారు దయాకర్,



అంతయ్య, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఒరుగంటి శ్రీనివాస్, పెన్షనర్ల సంఘం మండల అధ్యక్షులు సంతోష్, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి శ్రీను, కేదారి, సీనియర్ పాత్రికేయులు రవిశర్మ, నసీరుద్దీన్, రాజేంద్రప్రసాద్, యాదగిరి, వీరమ్లు, సుభాష్, ఎల్లయ్య, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద క్షతగాత్రుడు శ్రీధర్‌రెడ్డికి ఏజేఆర్ చేయూత

*వలిగొండ ప్రభాతవార్త:*

వలిగొండ మండల కేంద్రానికి చెందిన మేకల శ్రీధర్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా బుధవారం ఏజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డి క్షతగాత్రున్ని, రకుటుంబ



సభ్యులను పరామర్శించి రూ. 25వేలు వైద్య ఖర్చుల నిమిత్తం అందించారు.

## తుంగతుర్తి




## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

*జాజిరెడ్డిగూడెం 06 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కొమ్మాల గ్రామానికి చెందిన సూరారపు లక్ష్మికి బుధవారం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పిఏసిఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సిఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగదారి వెంకటమ్మ వెంకటయ్య, ఎంపిటిసి బిక్కు నాయక్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కుక్కడపు సైదులు, శ్రీనివాస్, శేఖర్, ఉదయ్, సత్తయ్య, అర్జున్, సంపత్, వెంకటయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరి వృద్ధురాలికి బియ్యం అందజేత

*అడ్డగూడూరు 06 ప్రభాతవార్త*



మండలంలోని చౌళ్లరామారం గ్రామంలోని బీరప్ప గడ్డ కాలనీలో నివసిస్తున్న దిగిజు ఆగమ్మ అనే వృద్ధురాలు ఎటువంటి జీవనాధారం లేక వచ్చే పింఛన్ మీద ఆధారపడి జీవనం సాగిస్తూ ఇబ్బంది పడుతున్న తరుణంలో వృద్ధురాలి ఆర్థిక పరిస్థితిని గమనించి ఆ కాలనీ యువకులు అందరు కలిసి బుధవారం వృద్ధురాలికి 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంబాల మల్లేష్, కోటమర్తి మల్లేష్, ఉదేశ్, విజయ్, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిసి కార్పోరేషన్ చెక్కుల పంపిణీ

*అడ్డగూడూరు 06 ప్రభాతవార్త*



కుల వృత్తిదారులకు ఆర్థికంగా చేయూతనివ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం బిసి కార్పోరేషన్ నుండి వంద శాతం సబ్సిడీతో అందిస్తున్న రూ.లక్ష సాయం పథకం ద్వారా అడ్డగూడూరు మండలానికి మంజూరైన 25 మంది లబ్దిదారులకు బుధవారం చెక్కులను ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ తిరుమలగిరిలోని ఆయన కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అంజయ్య, జడ్పిటిసి జ్యోతి అయోధ్య, సహకార బ్యాంక్ చైర్మెన్ వెంకటేశ్వర్లు, ప్రభాకర్‌రెడ్డి, నాయకులు మహేంద్రనాథ్, భాస్కర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, అధ్యక్ష కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లిని రెవిన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

నాంపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

నాంపల్లి మండలాన్ని రెవిన్యూ డివిజన్ చేసి దేవరకొండ జిల్లాను చేయాలని బుధవారం అఖిలపక్షం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. భౌతికంగా, భౌగోళికంగా అన్ని అర్హతలు కలిగిన నాంపల్లిని రెవిన్యూ డివిజన్ చేయాలని, నాంపల్లి మండలాన్ని చండూరులో కలపవద్దని గతంలో ఉన్నటువంటి నాంపల్లి తాలూకా కేంద్రంగా ఉన్నటువంటి నాంపల్లిని రెవిన్యూ డివిజన్ చేయాలన్నారు. కొంత మంది రాజకీయ నాయకుల స్వార్ధ ప్రయోజనాల కోసం నాంపల్లి అభివృద్ధి అత్యధికంగా వెనుకబడి ఉందని, ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వాళ్ల అభిఒప్రాయాన్ని తెలపాలని లేని పక్షంలో వాళ్ల ఇళుల ముట్టడి చేస్తామని హెచ్చరించారు. నాంపల్లి మండలాన్ని రెవిన్యూ డివిజన్ చేసేంత వరకు నిరహార దీక్షలు, రాస్తారోకోలు, ఆమరణ నిరహార దీక్షలకైనా సిద్దపడతామని ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గాలెంక గురుపాదం, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వాశిపాక ముత్తిలింగం, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గాదెపాక వేలాద్రి, అమరవీరుల ఆశయసాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయిరాం, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మంగి మహేష్, బీసీ సంఘం నాయకులు అబ్బనబోయిన వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుషిపాక శాంతికుమార్, బుషిపాక జగన్, గుమ్మడి నరసింహారెడ్డి, మురళి, వీరమళ్ల లవయ్య, బిరుదోజు యాదమ్మ, పూదరి సైదులు, దీవెన ఫౌండేషన్ చైర్మన్ బి. వెంకటయ్య, ఇరిగి వెంకటయ్య, అన్ని గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి

నిడమనూరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

మండల సమగ్రాభివృద్దికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని జడ్పీటీసి రామేశ్వరి మట్టారెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బొల్లం జయమ్మ అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలో మౌళిక సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతిధులు సమిష్టిగా పనిచేయాలన్నారు. మండలంలోని ముకుందాపురం గ్రామంలో మిషన్ భగీరథ పైపులు సరిగా వేయలేదని, పైప్ లైన్ లీకేజి అవుతుందని కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె సలీం సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తాము ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకురాగా సంబంధిత ప్రజ ప్రతినిధులు, అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పలు శాఖ అధి కారులు నివేదికలు చదివి విఽ పించారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా నివేదికలకే పరిమితమైందని పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ప్రమోద్‌కుమార్, ఎంపిటిసి రాణి రమేష్, భాస్కరి నారాయణ, నాగేంద్ర శ్రీనివాస్, సర్పంచ్ రమేష్, సలీం, ఎంపీవో రామలింగయ్య, ఎంఈవో బాలు, ఎపీఎం నరసింహ, రాధాకృష్ణ, ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.




# గాంధీజీలో కన్నుల పండుగగా కృష్ణాష్టమి వేడుకలు

చండూరు,6సెప్టెంబర్,ప్రభాతవార్త:

స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. గోపికల వేషధారణలోఉన్న విద్యార్థులు ఉట్టికి కట్టిన తాడును లాగుతుండగా,కృష్ణుడి వేషధారణలో ఉన్న విద్యార్థులు ఉట్లు కొట్టారు.పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కార్యక్రమాన్ని ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజి విద్యాసంస్థల చైర్మన్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ కృష్ణాష్టమి రోజు భక్తులు పగలంతా ఉపవాసంతో ఉండి సాయంత్రం శ్రీకృష్ణుడిని పూజిస్తారని ,పండ్లు,అటుకులు, బెల్లం, వెన్న, పెరుగు, మీగలు నైవేధ్యంగా సమర్పించి, ఊయలకట్టి అందులో శ్రీకృష్ణుడి విగ్రహాన్ని పడుకోబెట్టి ఊపుతూ భక్తి గీతాలు, కీర్తనలు ఆలపిస్తారని తెలిపారు. అన్ని గ్రామాల ప్రధాన వీధులలో ఎత్తుగా ఉట్లుకట్టి వాటిని పోటీపడి కొడతారని అందుకే ఈ పండుగను ఉట్ల పండుగ అంటారని అన్నారు.దుష్ట శిక్షణ శిష్ట రక్షణ అన్న గీతోపదేశంతో మానవాళికి దిశా నిర్ధేశం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ చెరిపల్లి రామయ్య, కట్టెకోలవెంకట్రావ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# విద్యార్థి జీవితాన్ని మలిచేది గురువే

## జెడ్పి ఫ్లోర్ లీడర్ పాశంరామ్‌రెడ్డి


తిప్పర్తి, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:



అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని ఎగిరే గాలిపటం విద్యార్థి అయితే ఆధారమైన దారం గురువు అని జెడ్పి ఫ్లోర్ లీడర్ తిప్పర్తి పాశం రామ్‌రెడ్డి అన్నారు. బుధవారం రోజు తిప్పర్తి మండల కేంద్రంలో జరిగిన తిప్పర్తి మండల ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈసందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు పొందిన తగరం అరుణశ్రీని ఘనంగా సన్మానించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన వినోద, చక్రు అభినందించారు. మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 14మందిని సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి కత్తుల అరుంధతి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్, వీరాచారి, వివిధ సంఘాల ప్రతినిధులు నామిరెడ్డి మహేందర్‌రెడ్డి, రమణ,శ్రీనివాస్ లక్ష్మినారాయణ,గోవర్ధన్‌రెడ్డి, లింగమల్లు,చక్రధర్, వెంకయ్య, విశ్వాస్ పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడిగా తావూరియా

నాగార్జునసాగర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:



నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని అభిరామేశ్వర ఆదర్శ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు తావూరియా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడంతో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషు తోటి ఉపాధ్యాయు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో సంతోషం కలిగించిందని దీంతో నాబాధ్యతను కూడా ఇంకా పెంచిందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో నాగపద్మ, రవీందర్, రవికుమార్, కోటేశ్వరి, స్పందన,అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు వార్త

## గాంధీజి పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

నాంపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



స్థానిక గాంధీజి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉట్టికి ఉన్న తాడును లాగుతూ ఉంటే కృష్ణుడి వేషధారణలో ఉన్న విద్యార్తులు ఉట్లు కొట్టారు. దీనంతటిని పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ కృష్ణాష్టమి రోజు భక్తులు పగలంతా ఉపవాసం ఉండి సాయంత్రం శ్రీ కృష్ణుని పూజిస్తారని, శ్రావణ మాసంలో లభించే పళ్లు, అటుకులు, బెల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడ నైవేద్యంగా పెట్టి ఊయల కట్టి అందులో శ్రీ కృష్ణుని విగ్రహం పడుకోబెట్టి ఊపుతూ రకరకాల పాటలు, కీర్తనలు పాడి భక్తిశ్రద్ధలతో ఈ పండుగ చేస్తారని తెలిపారు. అన్ని గ్రామాల ప్రధాన వీధులలో ఉట్లు కట్టి పోటీ పడి వాటిని కొడతారని అందుకే ఈ పండుగను ఉట్ల పండుగ అంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కర్నాటి నాగరాజు, ప్రిన్సిపాల్ బంధనాం సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేషనల్ లోక్ అదాలత్

చండూరు,6సెప్టెంబర్,ప్రభాతవార్త:

ఈ నెల 9న కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ ఉందని, ఏవైనా కేసులు ఇరువర్గాలమద్య ఉన్నట్లైతే రాజీ చేసుకునేందుకు అవకాశం ఉందని చండూరు పోలీసులు తెలిపారు. డేడి,యాక్సిడెంట్,చీటింగ్ భూతగాదాలు, వివాహబంధానికి సంబందించి తదితర .రాజీ చేసుకోదగ్గ కేసులకై ఇరు వర్గాలు ఈ నెల 6నుండి 9వరకు సంబందిత పోలీస్ స్టేషన్‌కు హాజరైతే వారిని కోర్టులో ప్రవేశపెట్టి కేసు పూర్తిగా కొట్టివేయబడుతుందని తెలిపారు. సమాచారం కోసం కానిస్టేబుల్ జి,సురేష్ ఫోన్ నెంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



కొండమల్లేపల్లి పట్టణంలో సాగర్ రోడ్డులోగల రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థిని, విద్యార్థులు డ్రామా, నృత్యాలు, పాటల ద్వారా తమ భక్తిని ప్రదర్శించడం జరిగింది. అంతేకాకుండా విద్యార్థులందరూ రాధాకృష్ణ వస్త్రధారణతో అందరినీ అలరించడం జరిగింది. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఆనందరెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణుని జననం, అతని యొక్క గొప్పతనాన్ని, కృష్ణుని లీలలు విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫరీహన్ సుల్తానా, బాలయ్య, యశ్వంత్, నాగమణి, విజయలక్ష్మి, సంధ్య, ప్రత్యూష, ధనమ్మ, శైలజ, మాధవి, సువర్ణ, ఉమామహేశ్వరి, సిహెచ్ శోభారాణి, బి.ధనలక్ష్మి, నిరీక్షణ, నిఖిత, దీపిక, సరస్వతి, రాధిక, అశ్విత, సుజాత, సుష్మ, అంకిత, కళ్యాణి, శోభారాణి, కీర్తిచందన, స్వాతి, డ్యాన్స్ మాస్టర్ చిన్నా తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల బలోపేతానికి ప్రభుత్వ కృషి

## కొత్త పంచాయితీరాజ్ చట్టంపై అవగాహన ఉండాలి

### మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

**ప్రభాతవార్త, సూర్యాపేట :** స్థానిక సంస్థల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, కొత్త పంచాయితీరాజ్ చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంత కండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో జరిగిన పంచాయితీరాజ్ సమ్మేళన కార్యక్రమంలో రెగ్యులరైజ్ అయిన 180 మంది పంచాయితీ కార్యదర్శులకు నియామక పత్రాలను అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శులు అందిస్తున్న సేవలు ఎనలేనివన్నారు. దేశంలో 20 అవార్డులకు గాను 19 అవార్డులు తెలంగాణకే వచ్చాయని ఇందుకు స్థానిక సంస్థల పనితీరు నిదర్శనమన్నారు. రెగ్యులరైజ్ నియామక పత్రాలు పొందిన కార్యదర్శులంతా అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం వివిధ నోటిఫికేషన్లను జారీ చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించిందన్నారు. విద్యుత్ శాఖలో 23 వేల అవుట్ సోర్సింగ్ పోస్టులను పర్మినెంట్ చేశామన్నారు. పంచాయితీరాజ్ చట్ట విధి విధానాలపై వివరిస్తూ స్థానిక సంస్థల బలోపేతానికి కృషి చేయాలన్నారు. కొత్త పంచాయితీరాజ్ చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ



నియామక పత్రాలను అందజేస్తున్న మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

కార్యక్రమంలో కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జా దీపిక యుగంధర్, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యేలు గాదరి కిషోర్‌కుమార్, బొల్లం మల్లయ్యయాదవ్, అదనపు కలెక్టర్ సిహెచ్. ప్రియాంక, సీఈవో సురేష్, జిల్లా అధికారులు కిరణ్‌కుమార్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ నమోదు కానీ వారు నమోదు చేసుకోవాలి : కలెక్టర్ ఆర్.వి.కర్ణన్




దివ్యాంగులకు ఉచిత రవాణా సౌకర్యం, ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రంలలో ప్రత్యేక సౌకర్యాలు

**ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ :** ఓటు హక్కు ఉన్న దివ్యాంగులు తమ ఓటు హక్కును ఎన్నికలలో వినియోగించుకోవాలని ఓటర్ నమోదు కానీ వారు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. భారత ఎన్నికల సంఘం దివ్యాంగులకు ఉచిత రవాణా సౌకర్యం,ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రంలలో ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం నాడు కలెక్టర్ సమావేశ మందిరంలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా దివ్యాంగులకు ఎన్నికల సంఘం కల్పిస్తున్న సౌకర్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు తమ ఓటు హక్కుని వారికి ప్రత్యేక క్యూ లైన్‌లో ఏర్పాటు చేయడం జరుగుతుందని వారికి అవసరం ఆగు వీల్ చైర్ మరియు దివ్యాంగుల కోసం ప్రత్యేక రవాణా సదుపాయాన్ని కల్పించడం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయని వీటన్నిటినీ ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది. దివ్యాంగులు విధిగా ఓటరు ఐడి కలిగి ఉండి పిడబ్ల్యూడిలో నమోదు అయిఉండాలి. ఈ విషయంలో స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధిశాఖ అధికారి ప్రత్యేక చొరవ తీసుకొని అంగన్వాడీ కార్యకర్తలు సూపర్వైజర్లు, సిడిపిఓలు క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఇవే గాక నడవలేని స్థితిలో ఉండి, కదలలేని స్థితిలో ఉన్న దివ్యాంగులకు ఇంటి వద్ద నుండే ఓటు హక్కు వినియోగించుకోవడానికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 38572 మంది కిపైగా దివ్యాంగ ఓటర్లు ఉన్నారు. అందులో 36382 మందికి ఓటర్ ఐడిలు ఉన్నవి. 1051 మంది నూతనంగా ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధిశాఖ కృష్ణవేణి డిఆర్‌డిఓ కాలిందిని, పాల్గొన్నారు.

# వెలిమినేడు - పిట్టంపల్లి రోడ్డుపై గుంతలకు మరమ్మత్తులు

### వార్త కథనానికి స్పందించిన సర్పంచ్, ఎంపిటిసి




**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులోని జాతీయ రహదారి నుండి పిట్టంపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డుపై ప్రమాదాల నివారణ చర్యలకు సర్పంచ్, ఎంపిటిసి ఉపక్రమించారు. పిట్టంపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డుపై కిలోమీటర్‌కు పైగా ప్రమాదకరంగా గుంతలు ఏర్పడడం, దీనికి తోడు వర్షాలకు రోడ్డు చిత్తడిగా మారడంతో పాటు గుంతల్లో నీరు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. దీంతో ఈ రోడ్డున ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో వార్త దినపత్రికలో ఈ నెల 4వ తేదీన సోమవారం ప్రమాదకరంగా వెలిమినేడు - పిట్టంపల్లి రోడ్డు అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనికి వెంటనే స్పందించి పిట్టంపల్లి గ్రామ సర్పంచ్ ఈసం బాబు, వెలిమినేడు - 2 ఎంపిటిసి దేవరపల్లి సత్తిరెడ్డిలు తమ సొంత డబ్బులతో జాతీయ రహదారి నుండి ఆ గ్రామానికి వెళ్లే రోడ్డులో ఏర్పడిన గుంతల్లో మట్టి పోయించి తాత్కాలికంగా పూడ్చివేయించారు. త్వరలోనే బిటి రోడ్డు మరమ్మత్తు పనులను కూడా చేపట్టేలా పరిశ్రమల యాజమాన్యం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాహనదారుల, ప్రజల ఇబ్బందులను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ప్రభాతవార్తతో తెలిపారు.

# పామాయిల్ పెంపకంతో ఆర్థిక పరిపుష్టి సాధించవచ్చు - ఆయిల్‌ఫెడ్ చైర్మన్



**వలిగొండ, ప్రభాతవార్త :** వరికి ప్రత్యామ్నాయంగా పామాయిల్ మొక్కల పెంపకంతో రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొంది ఆర్థిక పరిపుష్టి సాధించవచ్చునని రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని నెమలికాల్వ గ్రామంలోని వంగాల వాసుగౌడ్ వ్యవసాయ క్షేత్రంలో పామాయిల్ సాగుకు మొక్కలను నాటే కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిదిగా పాల్గొని మొక్కలు నాటి మాట్లాడుతూ .. రైతులు పామాయిల్ సాగుపై ఆసక్తి కనబర్చాలని, తద్వారా ప్రభుత్వ సబ్సీడీతో ఆర్థికంగా బలపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వంగాల వెంకన్నగౌడ్, స్థానిక సర్పంచ్ వంగాల భిక్షపతిగౌడ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకట్‌రెడ్డి, కొండె నర్సింహా, రేగు మల్లేశం, మాజీ హై కోర్టు జడ్జీ వంగాల ఈశ్వరయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# 5గేట్లు 3ఫీట్స్ మేర ఎత్తి నీటి విడుదల



**కేతేపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** తక్షణనీటి మట్టం ఇన్‌ఫ్లోలు మరియు అవుట్ ఫ్లోలు నీటిమట్టం ప్రస్తుతం 643.70 అడుగులు / 645.00 అడుగులు సామర్థ్యం (ప్రస్తుతం/స్థూల) : 4.12/ 4.46 టియంసి మొత్తం ఔట్ ఫ్లో : 10145.77 క్యూసెక్కులు ద్వారా గేట్లు : 9729.80 క్యూ సెక్కులు (క్రెస్ట్ గేట్ 5 సంఖ్యలు) (3,4,8,10,12 ఒక్కొక్కటి 3 అడుగులు ) కాలువలు: 336 క్యూసెక్కులు ఎడమ కాలువ : 168 సి/ఎస్(21) కుడి కాలువ: 217 సి/ఎస్ (27) ఇన్ ఫ్లో: 10145.77 క్యూసెక్కులు

# ఓటు హక్కు లేని వారు నమోదు చేయించుకోవాలి

### కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



**భువనగిరి ప్రభాతవార్త:** కొత్త ఓటరు నమోదుకు ఈనెల 19 వరకు గడువు ఉన్నందున 18 సంవత్సరాలు నిండిన వారు, ఓటు హక్కు లేని వారిని గుర్తించి ఓటరుగా నమోదు చేసేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. బుధవారం ఆయన కాన్ఫరెన్స్ హాలులో రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశమై గత వారం నుండి ఇప్పటివరకు జరిగిన ఓటరు జాబితా సవరణ వివరాలు, బూట్ లెవల్ ఏజెంట్ల నియామకం గురించి సమీక్షించారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఆగస్టు 21వ తేదీ వరకు 91 భువనగిరి, 97 ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గాల ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించడం జరిగిందని, భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి 2,06,883 ఓటర్లు, ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి 2,20,638 ఓటర్లుగా మొత్తం 4,27,471 ఓటర్లు ఉన్నారని తెలిపారు. రెండవ ప్రత్యేక ఓటరు స్వరణ కార్యక్రమం ద్వారా ఈనెల 19 వరకు మార్పులు, చేర్పులు, తొలగింపులకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం క్రింద గత నెల 26, 27 తేదీలలో, ఈనెల 2, 3 తేదీలలో దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, ఫారమ్ 6, 7, 8 క్రింద మొత్తం 3471 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఫామ్ 6, 7, 8 సంబంధించి నేటి వరకు మొత్తం 21,060 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, ఇందులో 5695 దరఖాస్తులు ఆమోదించబడ్డాయని, 154 తిరస్కరించబడ్డాయని, 15,211 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. ఇప్పటి వరకు మొదటి దశలో ముద్రించిన 14,750 ఓటరు కార్డులను, రెండవ దశలో ముద్రించిన 13,386 ఓటర్ల కార్డులను స్పీడ్ పోస్టు ద్వారా ఓటర్లకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మూడవ దశలో ఉన్నటువంటి 20,477 ఓటరు కార్డులు ముద్రణలో ఉన్నాయని, రాగానే వీటిని కూడా స్పీడ్ పోస్టు ద్వారా ఓటర్లకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వచ్చే అక్టోబరు 1వ తేదీ వరకు 18 సంవత్సరములు నిండిన వారిని, ఓటు హక్కు లేని వారిని గుర్తించి ఓటరుగా నమోదు చేసేందుకు కృషి చేయాలని, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు చేసుకోవడానికి వెసులుబాటు కల్పించినందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కలిగించాలని కోరారు. చనిపోయిన వారు ఉంటే వారి కుటుంబ సభ్యుల నుండి దరఖాస్తు తీసుకోవడం, మరణధృవీకరణ పత్రం ద్వారా తొలగించేందుకు పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. డుప్లికేట్ ఓటు ఉంటే సంబంధిత ఓటరువద్దకు వెళ్లి అతని నుండే దరఖాస్తు తీసుకొని తొలగించడం జరుగుతుందని తెలిపారు. ఓటు నమోదుపై ఇవిఎం, వివి ప్యాట్ యంత్రాలపై అవగాహన కోసం మొబైల్ వాహనాల ద్వారా అవగాహన కలిగించడం జరుగుతుందని, అలాగే కలెక్టరేటు, ఆలేరు తహసిల్దారు కార్యాలయాలలో ఇవిఎం ఓటింగ్ యంత్రాల ప్రదర్శనా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరూ ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన పొందాలని సూచించారు. అలాగే మున్సిపాలిటీ వార్డులలో అనౌన్సమెంట్ ద్వారా ఓటు నమోదు చేసుకోవాలని ప్రచారం చేయడం జరుగుతున్నదని తెలిపారు. బూత్ లెవల్ ఏజెంట్ల నియామకం వెంటనే చేసి వివరాలు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బహుజన సమాజ్ పార్టీ నుండి బంటు రామచంద్రయ్య, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి కుర్రా వెంకటేష్, సిపిఎం నుండి బట్టుపల్లి అనూరాధ, భారత రాష్ట్ర సమితి నుండి ఎ.వి.కిరణ్‌కుమార్, కలెక్టరేటు ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, డిటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.